Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 16-6-42 * No. 77

315387

లిబియాలో అయోమయమగు యుద్ధస్థితి

జర్మనుసేనాని యావత్తుబలమును వినియోగించుచున్నాడు

కీ॥ శే॥ డాక్టరు ఇ.వి.ఆర్ రావు

ప్రఖ్యాతఆంధ్రుని అస్తమయము

రాజప్రతినిధి సానుభూతి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 15:—

గౌ॥ శ్రీ ఈడ్పుగంటి రాఘవేంద్ర రావుగారు ఇండియా ప్రభుత్వ పౌర రక్షణశాఖ సభ్యులు యీవాళ మధ్యాహ్నం చనిపోయారని తెలుపుటకు విచారమగుచున్నది.

ఇటీవల విస్తరింపబడిన వైస్రాయీకార్య నిర్వహణందు కొత్తగా ఏర్పాటు అయిన పౌర రక్షణశాఖయొక్క మొదటిసభ్యుడుగా డా॥ రాఘవేంద్రరావుగారు చార్జి పుచ్చుకొనేందుకు ఇంగ్లాండునుండి ఇండియా కువచ్చినప్పటినుండి జబ్బుగా నుండిరి. వారి జబ్బు మొదట కొంత నయమగుచున్నట్లు దోచెను. కాని యిటీవల కొన్ని వారాలుగా వ్యాధి అధికమై అపుడపుడు స్పృహ దప్పిపోవుచుండెను. వారు గతవారం ఢిల్లీ నుండి తన స్వస్థలమైన బిలాస్పూరు వెళ్లనుద్దేశించారు. కాని వ్యాధి హఠాత్తుగా ప్రకోపించినందువల్ల ప్రయాణం వాయిదా వేయబడెను.

డా॥ రాఘవేంద్రరావుగారు చనిపోవు సరికి వారికి 52 యేండ్లు ఉండెను.

డా॥ రాఘవేంద్రరావు చనిపోయిన కొద్ది నిమిషములలో ఆవార్త యితర వైస్రాయి సంఘ సభ్యులకు తెలియవచ్చెను. శ్రీయస్ ఆర్. సర్కారు, సర్ ఏ. రామస్వామి మొదల్యారు, శ్రీ యం. యస్. అణే, శ్రీ యస్. ఆర్. సర్కారు, కాసి రాస్ స్మిత్, శ్రీ యస్. యస్. రాయి, జనరలు సర్ గార్డన్ జాలీ, సర్ సుదనాత్ బెనర్జీ, ఏ. సి. ప్రియర్, జే. డి. టైసన్, శ్రీ యస్. ఆర్. పిళ్లై, రా॥ బా॥ వి. పి. మీనన్, రా॥ బా॥ విశ్వనాథ్, శ్రీ త్రివేది, డా. సుపంతి సెన్ గార్లు అంత్యక్రియలసమయమున హాజరైరి. ఢిల్లీ పత్రికా రచయితల సంఘం తరపున సంఘాధ్యక్షుడు శ్రీ యం. యస్.

(3 వ పేజీ చూడుడు)

ను చూడటానికి వచ్చిరి. తరువాత అశేష ఇండియాప్రభుత్వఉద్యోగులుకూడా వచ్చిరి

వైస్రాయిగారు సంతాపము దెలుపుట

వైస్రాయిగారు రావుపతిగారికి పరామర్శలేఖను అందజేసిరి. దానిలో వైస్రాయి గారు యీవిధముగా వ్రాసిరి.

మీ విఖ్యాత భర్త చనిపోయినవార్త శీఘ్రమే విన్నాను. ఆవార్త నాకు అత్యంత విచారము కలిగించెను. వారు నా కార్యనిర్వాహకులలో ప్రముఖులుగా నుండి నాకు మిత్రులుగా నుండిరి. వారి అకాలమరణము దేశానికి, ప్రభుత్వానికి గొప్ప నష్టం కలిగించెను. అనేకయేండ్లనుండి వారు నాకు పరిచితులై యుండిరి. ఇండియాకార్యదర్శి సలహాదారుని హోదాను వారు నాకోరికపై వదలి ఇండియాకార్యవర్గ సభ్యత్వమును త్యాగంతో స్వీకరించినందుకు నాకు చాలా సంతృప్తికలిగెను. ఇండియా కార్యవర్గ సభ్యుడుగా వారు నాకు మంచిసహాయిస్తూ సహాయపడిరి. ఇటీవల జబ్బుగానుండియు వారు తమవిధిని నెరవేరుస్తూనే యుండిరి.

డా. రాఘవేంద్రరావుగారు చనిపోయినందుకు నాకు కలిగిన అత్యంతసంతాపము దెలుపుతూ మీకు నా సానుభూతిని అందజేస్తున్నాను.

అంత్యక్రియలు

గవర్నరు జనరలు కార్యవర్గసభ్యుడు డా. ఇ. రాఘవేంద్రరావుగారి అంత్యక్రియలు యీ రాత్రి జరిగెను. సర్ ఆర్. మా క్స్వెల్, సర్ జే రైస్మాన్, సర్ రామస్వామి మొదల్యారు, సర్ ఫీరోజ్ ఖాన్ నూన్, శ్రీ యం. యస్. అణే, శ్రీ యస్. ఆర్. సర్కారు, కాసి రాస్ స్మిత్, శ్రీ యస్. యస్. రాయి, జనరలు సర్ గార్డన్ జాలీ, సర్ సుదనాత్ బెనర్జీ, ఏ. సి. ప్రియర్, జే. డి. టైసన్, శ్రీ యస్. ఆర్. పిళ్లై, రా॥ బా॥ వి. పి. మీనన్, రా॥ బా॥ విశ్వనాథ్, శ్రీ త్రివేది, డా. సుపంతి సెన్ గార్లు అంత్యక్రియలసమయమున హాజరైరి. ఢిల్లీ పత్రికా రచయితల సంఘం తరపున సంఘాధ్యక్షుడు శ్రీ యం. యస్.

యుద్ధకార్యములు చేయుచున్న బ్రిటను స్త్రీలు

20 మొదలు 30 సంవత్సరములు వయస్సు గల అవివాహితులగు స్త్రీలందరు ఫ్యాక్టరీలలో పనిచేయుచున్నారు. ఒక కర్మాగారములో పనిచేయుచున్న యువతి.

అక్రోమా గజాలా ఎల్ ఏడెములు బ్రిటిషువశమునందే యున్నవి

బ్రిటిష్‌సేనలు కొత్తస్థానములను చేరుకొనుట

కైయిరో, జూన్ 15:—

"లిబియా యుద్ధములో స్థితిగతులు విషమముగా నున్నవనియే చెప్పవచ్చును. బ్రిటిషు సైన్యము క్రొత్తస్థలములలో పాదుకొని గట్టివట్టుదలతో పోరుచునే యున్నది.

అక్రోమాకు దక్షిణమున జరిగిన గొప్పటాంకుయుద్ధముయొక్క ఫలిత మేమైనదో ఇంకను సమాచారము తెలియలేదు." అని రాయిటరు విలేఖరి లండనుకుపంపిన వృత్తాంతములో కలదు.

గజాలా-టోబ్రూకుమార్గ విచ్ఛేదయత్నము

లండను, జూన్ 15:—

అక్రోమానుండి ఉత్తరముగా పోయి కోస్తాలో గజాలాకును, టోబ్రూకును మధ్యనున్న స్థలమును జర్మనులు చేరుకొనినచో, గజాలాలోనున్న బ్రిటిషు సేన ఒంటరిగా చిక్కిపోవును.

బ్రిటిషుసైన్యము క్రొత్తస్థలములను ఆక్రమించుట

జర్మనుసేనల క్రొత్త విజృంభణమును ఎదుర్కొనుటకుగాను కొన్ని బ్రిటిషుసైన్యము ఇప్పుడున్న స్థలములనుండి వెనుకకుతగ్గి క్రొత్త స్థలములను ఆక్రమించుట అవసరమయ్యెనని అన్నాలిస్టు వ్రాయుచున్నాడు.

బ్రిటిషు ప్రకటన

కైయిరో, జూన్ 15:—

బ్రిటిషు ప్రకటనలో ఈ క్రింది విశేషములు గలవు:—

"గజాలాలోనున్న సైన్యము ఒంటరిగా చిక్కిపోవునట్లు చేయుటకై, అక్రోమాను మొదట పట్టుకొనుటకు జర్మనుసేనలు ప్రయత్నించుచున్నవి.

జర్మను తంత్రము-బ్రిటిష్‌వారి ఎత్తుగడ

ట్రిగ్-కాపుజ్జో రోడుకు ఉత్తరమున అక్రోమాలో నున్న బ్రిటిషు స్థలములపై జర్మనులు దాడి చేయుచుండగా, ఈ జర్మనులపై దక్షిణమునుండి బ్రిటిషువారు దాడి గావించుచున్నారు.

ఎల్ ఏడెమునకు తూర్పున బ్రిటిషువారు జర్మనులను తరిమివేసిరి."

ఎల్ ఏడెం ప్రాంతమున యుద్ధము

క్రొత్తఢిల్లీ, జూన్ 15:—

ఎల్ ఏడెమును మీదకు దక్షిణమునుండి క్రోసికొనివచ్చిన ఒక జర్మను సేనను భారతీయ సైనికదళము తిరుగగొట్టెను. అందువల్ల ఎల్ ఏడెమును చుట్టుకొని జర్మనులు ముంచుకు పోవలసివచ్చెను. దానిని జయించుటకు యిప్పుడు పూనుకొనుటలేదు.

రెండవ జర్మనుసేన ఎల్ ఏడెమునకు తూర్పుననున్న ప్రదేశమునుండి పడమరగా పోయి మొదటి జర్మనుసేనను కలసికొనెను.

ఎల్ ఏడెమునకు, తిమిలీదూడాలోడును అక్రమించుటకు మూడవ జర్మనుసేన పాటుపడుచున్నది.

టాంకుయుద్ధ తీవ్రత

అక్రోమా ఎల్ ఏడెము యుద్ధరంగములలో, అక్రోమా రంగములోనే టాంకుయుద్ధము తీవ్రముగానున్నది.

జర్మను సప్లయిమార్గ విధ్వంసము

ఈ యుద్ధరంగములకు పడమటినుండి జర్మను సప్లయిలందచ్చు మార్గముపై భారతీయ సైనికులు దాడి చేయుచున్నారు.

మరమ్మతు అగుచున్న 26 జర్మను టాంకులను ఒక భారతీయ సైనికదళము ధ్వంసముచేసెను.

లిబియా యుద్ధతీవ్రత

రాయిటరు విలేఖరి వృత్తాంతము:—

"లిబియాయుద్ధము బాగా తీవ్రముగున్నది. ఉభయపక్షములకు నష్టము విపరీతముగా నున్నది. మొదటివారములోనే జర్మనులకు 260 టాంకులు నష్టమైనవి.

జర్మనులు కోల్పోయినన్ని టాంకులు మరల వారికి సమకూరినవా అనుసంగతి తెలియుటలేదు. కాని కొన్ని క్రొత్త జర్మను టాంకులు వచ్చియుండవచ్చును.

జర్మనుటాంకులను జర్మను విమానములు గొడుగువలె కప్పుచున్నవి. అన్ని జర్మను విమానములు కనులబ్రిచునా అనుట ముఖ్యమైన ప్రశ్న.

ముందేమి జరుగునో ఊహించుటకు సాధ్యపడుటలేదు. సర్వము అయోమయముగా నున్నది. టోబ్రూకురక్షణలపై ఇంతవరకు జర్మనులు పెద్దగా దాడి గావించలేదు అక్రోమాగజాలా ఎల్ ఏడెములు ఇంతవరకు బ్రిటిషువారి చేతిలోనేవున్నవి. ఈ మూడిటిని పట్టుకొన్న తర్వాతగాని టోబ్రూకుకు అపాయము తలపెట్టరు.

కాని ఎచ్చటపట్టిన అచ్చట యుద్ధము ప్రారంభించు శక్తిసామర్థ్యము లిప్పుడు జర్మనుల చేతిలో నున్నవని ఒప్పుకొనక తప్పదు. శనివారం చేకూరిన విజయమును పురస్కరించుకొని పురోగమనమునకు వారు గొప్ప సన్నాహములు చేసికొనిరి."

బ్రిటిషువిమాన ప్రతాపము

కైయిరో, జూను 15:—

టోబ్రూకువద్దనున్న బ్రిటిషు వారలకు అటకాయింపవచ్చిన మూడు జర్మను విమానములు కూలెను. యుద్ధరంగమును అక్రోమాలో శత్రు మోటారు శకటముల పంక్తులపై బ్రిటిషు విమానములు బాంబులు వేసినవి. డెర్నా మెర్సా సుట్రాలపైన గూడ బాంబులు వేదజల్లెను.

సెబాస్టపూలుకు సప్లయిలు

సెబాస్టపూలులోని రష్యనులకు నల్లసముద్రము నీదుగా రష్యనువారు సప్లయిలు కొనివచ్చి చేర్చగలుగుచున్నవి. జర్మను టార్పెడోబోట్లును జర్మనువిమానములును ఈనావలను ఆటంకపరచుటకు ప్రయత్నించెనుగాని వాటిప్రయత్నములు కొంచెమైనను ఫలించలేదు.

విమాన విధ్వంసక ఫిరంగులు విరివిగా ఉపయోగించుట

సెబాస్టపూలువద్ద ఉభయపక్షములవారును ఉపయోగించుచున్న ముఖ్యమైన ఆయుధము విమాన విధ్వంసక ఫిరంగి. విమానములను పడగొట్టుటకు మాత్రమే కాక రష్యనులు, జర్మను కాల్బలమును నాశనముచేయుటకుగూడ వాటి పైకి ఈ యుద్ధనావలు పరుషముగా ఫిరంగి గుండ్లు ప్రేల్చుచున్నవి. ఈ యుద్ధనావల లోనున్న నౌకాదళ సైనికులు దిగి సెబాస్టపూలులో ప్రవేశించి అచ్చటగల ఇతర సైనికులతో కలసి జర్మను దాడుల నెదిరించుచున్నారు. కోస్టాలో జర్మను సైనికస్థావరము గలచోట్ల ఈనౌకాదళ సైనికులు కొలదిగా దాడులు జరిపి కలవరపరచి తిరిగి వచ్చుచున్నారు.

రష్యనులు క్రూయిజర్లు, డిస్ట్రాయర్లు మోటారు టార్పిడోలు కలసి నల్లసముద్రములో జర్మను జలాంతర్గాములున్నవేమో అని చాలా జాగ్రత్తగా వెతకుచున్నవి. సెబాస్టపూలు నల్లసముద్రములో గల ముఖ్యమైన రేవు పట్టణము. కనుక ఇట్టి జాగ్రత్త అవసరము.

సెబాస్టపూలు రంగములో ఘోరమగు యుద్ధము సాగుచున్నట్లు రష్యను సైనిక ప్రకటన తెలుపుచున్నదిగాని దానిలో వివరములేమియు లేవు.

ఖార్కోవు రంగములో జర్మను తిరోగమనము

గొప్పవిజృంభణమునకు మరల జర్మను ప్రయత్నం

సెబాస్టపూలు రక్షణకు రష్యను నౌకాదళము రాక

చాలాకాలము సెబాస్టపూలు నిలువబడగలదని రష్యనుల ధైర్యము

లండను, జూను 15:—

ఖార్కోవు రంగములో జర్మను టాంకుల గుంపులు రష్యనుల ధాటికి అగజాలక వెనుకకుపోవుచున్న వనియు, ఒక్కొక్కగుంపులో సుమారు 120 టాంకులు గలవనియు, జర్మను టాంకులకును సైనికులకును ఇచ్చట కలిగిన నష్టము చాలా అధికమనియు రష్యను రేడియో ప్రకటించెన.

ఎంతనష్టమునకు లోనైనను వెరువక ఈరంగములో వెద్దయెత్తున విజృంభించుటకు జర్మనులు గొప్ప సన్నాహములు చేసినట్లు లండనులో తెలిసినది.

ఖార్కోవు రంగం

లండను, జూన్ 15:—

ఖార్కోవు రంగమునందు ఎక్కువమంది రష్యను సైనికులను ఖైదీలుగా పట్టుకొనినట్లు జర్మనులు బయలుపరచిన వార్త యొక్క నిజానిజములు లండనులోని బ్రిటిషు ప్రభుత్వాధికారికింకను తెలియలేదు.

నిన్న శత్రుటాంకు దళముల కాల్బలముల దాడులను వెనుకకు నెట్టివేసినట్లును 180 జర్మను టాంకులను ధ్వంసముచేసినట్లును రష్యను సైనిక ప్రకటన వివరించుచున్నది. ఆ ప్రకటన ప్రకారం గత రెండు దినములలో ఇచ్చట జర్మనునష్టము 2850 మంది సైనికులు, విశేషమగు యుద్ధసామగ్రి.

ఖార్కోవురంగవిలో యుద్ధము కాకససు ప్రవేశార్థమే

ఖార్కోవు రంగంలో జర్మను లింతతీవ్రముగా యుద్ధముచేయుచున్నది, అచ్చటినుండి కొంతసేనను భూమార్గముగా, కాకసుదేశద్వారమగు రోస్టావుకడ్డకు పంపగలుగు నిమిత్తమే. టాగన్‌రాగునుండి మరికొంత సేనను వారు రోస్టావు వంకకు పంపగలరు. రెండు సేనలును రోస్టావువద్దకలిసికొని రోస్టావును వశపరచుకొనినచో, అచ్చటినుండి కాకసుసులో ప్రవేశించవచ్చునని జర్మనుల ఉద్దేశ్యము. ఖార్కోవు రంగములో విజయము కలుగు సూచన కనుపించినచో, టాగన్‌రాగునుండి గూడ రోస్టావు వంకకు జర్మనువిజృంభణము ప్రారంభమగును.

ఖార్కోవురంగములో యుద్ధము కాకసు ప్రవేశార్థమే ననుటకు సందేహము లేదు.

రష్యను తంత్రము

ఈ రంగములో ఖార్కోవుకు తూర్పున రష్యనుసేనాని తనసేనలను కేంద్రీకరించి జర్మనులతో పోరుటవల్ల గొప్ప ప్రయోజనము కలదు. ఇచ్చట నున్న సన్నని ప్రదేశములోనికి జర్మనుసేనలను ఆకర్షించి నాశనము చేయుటకు వీలగును.

సెబాస్టపూలు రంగం

లండను, జూన్ 15:—

జర్మనులు ముట్టడించిన సెబాస్టపూలును రక్షించుటకు నల్లసముద్రములోని రష్యను నౌకాదళ మచ్చటికి వచ్చినది. అచ్చట బాలక్లావా కొండలపైన నున్న జర్మను ఫిరంగి పంక్తులను నాశనముచేయుటకుగాను వాటిపైకి ఈ యుద్ధనావలు పరుషముగా ఫిరంగి గుండ్లు ప్రేల్చుచున్నవి. ఈ యుద్ధనావల లోనున్న నౌకాదళ సైనికులు దిగి సెబాస్టపూలులో ప్రవేశించి అచ్చటగల ఇతర సైనికులతో కలసి జర్మను దాడుల నెదిరించుచున్నారు. కోస్టాలో జర్మను సైనికస్థావరము గలచోట్ల ఈనౌకాదళ సైనికులు కొలదిగా దాడులు జరిపి కలవరపరచి తిరిగి వచ్చుచున్నారు.

రష్యను క్రూయిజర్లు, డిస్ట్రాయర్లు మోటారు టార్పిడోలు కలసి నల్లసముద్రములో జర్మను జలాంతర్గాములున్నవేమో అని చాలా జాగ్రత్తగా వెతకుచున్నవి. సెబాస్టపూలు నల్లసముద్రములో గల ముఖ్యమైన రేవు పట్టణము. కనుక ఇట్టి జాగ్రత్త అవసరము.

సెబాస్టపూలు రంగములో ఘోరమగు యుద్ధము సాగుచున్నట్లు రష్యను సైనిక ప్రకటన తెలుపుచున్నదిగాని దానిలో వివరములేమియు లేవు.

గ్రీసులో అధికార ధిక్కారము

300 గ్రీకుఖైదీలను జర్మనులు వంటివేయు దలంచుట

లండను, జూను 15:—

గ్రీసుదేశములోనున్న ఇటాలియను అధికారులను ధిక్కరించుచు కొందరు ద్రోహకార్యములను ఎక్కువగా చేయుచున్నారు. అటువంటి పనులను వారు విరివిగా సాగించేయెడల, ప్రస్తుతం ఇటాలియను అధికారుల వద్దను జర్మను అధికారులవద్దను బందీతులుగా ఉంచబడిన 300 గ్రీకు ఖైదీలు కాల్చివేయబడెదరని గ్రీసులో ఆథెన్సు నగరంలోని వార్తాపత్రికలయందు జర్మను అధికారులు ప్రకటించిరి. పై జెప్పిన 300 మందిలో ఒకడు యీవరకే చంపివేయబడెను. ముగ్గురికి 15 సం॥ముల శిక్ష విధింపబడెను.

గ్రీసులో ప్రజలు అక్షరాజ్యాల అధికారమును ధిక్కరించుచు కుట్రలు చేయుచుండుటవల్ల గ్రీసులో అక్షరాజ్యాలవారు 18 దివి జనులసేనను ఉంచియున్నారు.

డర్బానులో విమానదాడి

హెచ్చరిక

డర్బాను, జూను 15:—

దక్షిణాఫ్రికాలో డర్బాను నగరమందును మారిట్జుబర్గునందును విమానదాడి హెచ్చరికనాదములు చేయబడెను. మారిట్జుబర్గులో ఆపాయము తొలగినట్లుగా భద్రనాదములు చేయబడెను. కాని, రాత్రి 11 గంటలవరకు డర్బానులో ఇంకను శత్రుప్రమాద హెచ్చరిక అమలులోనే యున్నది.

డర్బానులోను మారిజాబర్గులో నేడు సోమవారం రాత్రి 8 గంటలకు పిమ్మట దీపము లార్పివేయబడెను.

వాంగుఫెన్

జపానుసేనల ప్రవేశము

చికియాంగ్-కియాంగ్సీ సరిహద్దులవద్ద పోరాటము

చుంకింగు, జూన్ 15:—

నేడు చైనాప్రభుత్వ మిట్లు ప్రకటించెను: చికియాంగు పరగణాకు కియాంగ్సీపరగణాకు మధ్యనున్న సరిహద్దులవద్ద పోరాటము తీవ్రముగా జరుగుచున్నది.

వాంగుఫెనులోనికి జూను 13 తేదీని జపానుసేనలు ప్రవేశించెను. పురవీధులలో పోరాట మింకను సాగుచునే యున్నది. కియాంగ్సీ పరగణా తూర్పుప్రాంతములోనున్న యూపాన నగరములోనికి జపానుసేన ప్రవేశించెను. పెద్ద ఫిరంగులను విమానదాడులను ప్రయోగించి శత్రువులు యూపాను నగరములో ప్రవేశించిరి.

జపాను రష్యావైదండెత్తునా?

చుంకింగు, జూను 15:—

జపానుకు ఇతరచోట్ల పెద్దయుద్ధము తటస్థించుననియు, చైనామీద జపాను పద్ధతి ఆవిధముగా తగ్గుననియు చైనా ఆశించుచున్నది.

ఇప్పుడు చైనాస్థితి చాలా కష్టముగా నున్నది. విమానములమీద తప్పితే బ్రిటను అమెరికాలు ఇండియా ద్వారా సప్లయిలు చైనాకు పంపగలుగుటలేదు. ఇండియాకు చైనాకు మధ్య వేరే సప్లయిమార్గములేదు.

జపాను రష్యావైదండెత్తుచో

యూరోపుపై దండెత్తి రష్యాపైన జర్మనులవత్తిడితగ్గించుటకు బ్రిటను ఒడంబడికకుదుర్చుకొన్నది. ఈ ఒడంబడిక జపానులో బ్రిటిమార్పు కలిగించునను అంశమే చీనాకు ప్రధాన ముఖ్యము. తత్ఫలితంగా జపాను తూర్పు రష్యాపైన దండెత్తునెడల చీనా రష్యాతోకలిసి పోరును.

యూనానుకు భయము

చైనా పశ్చిమభాగములోనున్న యూనాను రాష్ట్రముమీదకు జపానువారు బర్మా ఇండియా ఇండో-చైనానుండియు ఒకేమారుగా విజృంభింపవచ్చును.

నాలుగు జపాను ఫైటర్ల నాశనము

లండను, జూన్ 15:—

ఆస్ట్రేలియాలోని మిత్రమండలి ప్రధాన కార్యాలయంవారిట్లు ప్రకటించిరి:—

"సోమవారం మధ్యాహ్నం 27 శత్రు బాంబర్లు ఫైటరురక్షణతోవచ్చి, డార్విన్‌పై దాడి జరిపినవి. కొద్దిగ జనహాని, అత్యల్పనష్టము కలిగెను".

ఆరోగ్యము

ఆనందము

పసిపిల్లలకు కేవలము సువాసన సబ్బును మాత్రమే కోరక విషమివారకమైనదియు, క్రిమి సంహారి యైనదియుఅగు సబ్బును కోరుడు. పసిపిల్లల చర్మముపై తఱచు పొట్టుతేగుచు బాధను కల్గించుచుండును. మార్గోసబ్బు సురుసు పిల్లల చర్మమును పరిశుద్ధముగా నుంచుటయే గాక సుతిమెత్తని చర్మమునకు అనవసర బాధ కలుగకుండా తోడ్పడును.

నీం ఆయిల్ చర్మమునకు శ్రేష్ఠమైన టానిక్ అని శాస్త్రజ్ఞులు ప్రకటించిరి. ఈ నూనెనుండి తయారైన సబ్బు మార్గో సబ్బు ఒక్కటే.

పిల్లల స్నానమునకు మార్గో సబ్బు వాడి వారి ఆరోగ్యమును కాపాడుడు.

మార్గోసబ్బు

టాయిలెట్ & మెడిసినల్

కలకత్తా కెమికల్ M. 1

కావలెను

ఏలూరు హరిజన బాలికా వసతి

గృహములో మేట్రనుగా పనిచేయుటకు సెకండరీ గ్రేయిన్‌డు, హిందూ యువతి కావలెను. బస ఉచితము. అర్హతలు, అనుభవము, కావలసిన జీతము మున్నగు వివరములతో జూను 25 లోగా వసతిగృహ కార్యదర్శి, ఏలూరునకు వ్రాయవలెను.

నోటీసులు

రేపల్లె డి॥ ము॥ కోర్టులో

OS. 163/30 EP. 212/41 EA. 271/42

వాది:—పల్లపోతు వీరభద్రయ్య.

ప్రతివాదులు:— 1. గొల్లపూడి వెంకమ్మ, 2. యీ వెంకటసుబ్బయ్య, 3. యీ వీర రాఘవయ్య వగైరాలు.

వాది ప్రతివాదులైన అనులు జరుపుచుండగా 1 to 3 ప్రతివాదులకు నేలు నోటీసు రూలునోటీసు పాట పర్మిషన్ నోటీసులనిమిత్తం 22-6-42 వాయిదా వేసినారు. గాన వాయిదాకు హాజరు అయి ఆక్షేపణలను తెలుపుకొనియెడల ఎక్సుపార్టి చేయబడునని తెలుపడమయినది.

రేపల్లె } మన్నెపల్లి శ్రీరాములు, వాది వకీలు.

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా రేలంగిగ్రామములోని తుమ్మలపల్లి మాణిక్యంబోర్డు మాధ్యమిక పాఠశాల తాలూకు ధర్మాధారపు ఆస్తి యగు 11-28½లు పల్లపుభూమిని, 1942-43 సంవత్సరము లగాయతు 5 సంవత్సరములు కవులుకు ఇచ్చుటకు గాను సదరు తణుకుతాలూకా తిరుపతిపురం గ్రామంలోని రామాలయమువద్ద ది 25-6-42 తేదీ ఉదయం 8 గంటలకు వేలము జరుపబడును.

షరా:-వేలములో పాల్గొనదలచినవారు ఆస్తి వివరములు, వేలముయొక్క, కవులు యొక్క షరతులు అ త్తిలి మకాంలోకలుషంకు రేంజి ఆఫీసరుగారివల్ల తెలిసికొనవచ్చును.

పశ్చిమ గోదావరిజిల్లాబోర్డు, ఆఫీసు - ఏలూరు, ది 8-6-42 } (Sd) ఎం.రంగయ్య, అధ్యక్షులు.

భారత్ ట్యుటోరియల్ కాలేజి

తెనాలి - స్థాపితం 1928

బెనారెస్ అడ్మిషన్ పరీక్ష-42 ఫలితములు— (60%)

2 వ తరగతి

గోగినేని చిన్నామణి
కొల్లిపర ధర్మరాజు
కూచిభొట్ల వెంకటరమణమూర్తి
పోతుకుచ్చి వటపత్రశాయి (గణిత ప్రవీణ)
పుల్లెల వీరయ్య
పోకల నారాయణరావు
యలమంచిలి ముద్దుకృష్ణయాచంద్రిచౌదరి

3 వ తరగతి

కాట్లూరి సావిత్రిదేవి
గోగినేని వెంకటకృష్ణచౌదరి
మేకా సత్యనారాయణస్వామి
పుష్పులూరి శ్రీరామకృష్ణయ్య
తాడేపల్లి సూర్యనారాయణమూర్తి.

పై కళాశాల జూన్ 24 వ తేది తెరువబడును. జూలై 1 వ తేదీనుండి పాఠక్రమము వివరములకు పోస్టేజిఖర్చులభరింపవలయును.

బి. యె. చలపతి, ప్రిన్సిపాల్.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.

ఆర్షరసాయనశాల

ముక్త్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములనుకొన్నిటిని మాత్రమే ఇచ్చుచున్నాము:

1. అభ్రకభస్మము (అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వ మేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారద్రోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరకును. స్వయముగా వచ్చి గాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారా గాని సలహా పొందవచ్చును.

Consulting Physician:—
ఆయుర్వేదభూషణ వైద్య రత్న, 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

గంటల పంచాంగం

చిత్రభాను సం॥ నిజజ్యేష్ఠము॥ తృతీయ 1942 సం॥ జూన్ 17 బుధవారం

బు॥ తృ॥ ఉ॥ 6-41 పుష్య రా॥ 11-28 వర్జ్యం ఉ॥ 6-5 మొ॥ 7-49 కు.

శు॥ చతుర్థి జూన్ 18 గురువారం

గు॥ చ॥ ఉ॥ 7-18 ఆశ్లే॥ రా॥ 1-8 వర్జ్యం ప॥ 1-10 మొ॥ 2-52 కు.

ఆంధ్రపత్రిక

1942 సం॥ జూన్ 16 వ తేది మంగళవారము

శ్రీ॥ శ్రీ॥

రాఘవేంద్రరావుగారు

భారత ప్రభుత్వ సభ్యులగు డాక్టరు ఈడ్పుగంటి రాఘవేంద్రరావుగారు నిన్నటిదినమున ఢిల్లీలో పరమపదించి రను వార్త దేశమందంతటను చాల విచారము గల్గించును. ఇటీవల శ్రీ రావుగారి ఆరోగ్యము బాగుగ లేదనియు, విశ్రాంతి గైకొనుటకు గాను తమపదవికి సెలవుపెట్టి తమ స్వస్థానమగు మధ్యరాష్ట్రములకు తిరిగి రానుండిరనియు దెలుపబడెను. కాని, ఇంతలో వారి వ్యాధి విషమించునని గాని, ఇంత నడివయస్సుండే జీవయాత్ర చాలింపవలసి వచ్చునని గాని యెవరును తలంచియుండరు. శ్రీ రాఘవేంద్రరావుగారు గొప్పప్రతిభాశాలి, పరిపాలనా పటుత్వము, ప్రజాసేవాపరాయణుడు. వినివలన, రాజకీయజీవితమును ప్రవేశించినకొలదికాలముననే వీరు, మధ్యరాష్ట్ర శాసనసభా కాంగ్రెసు పక్షమునకు నాయకు లైరి. ప్రధాన మంత్రి యయిరి, ప్రభుత్వ కార్యనిర్వాహక సభ్యు డయ్యెను. తుదకు మధ్యరాష్ట్రమున కొంతకాలము గవర్నరుపదవిని గూడ అధివసింపగల్గెను.

శ్రీ రావుగారి పరిపాలనాపదవుల నందుటలో, తమ రాజకీయ జీవితమునకు ప్రారంభమగు కాంగ్రెసును వదలిపెట్టవలసి వచ్చినను, వారి దేశాసేవాపరాయణతను మాత్రము ప్రత్యర్థులు గూడ అంగీకరించుచునే యుండిరి. గవర్నరుపదవియందునుగూడ వారు గాంధి టోపీధారణను మానలేదు. బ్రిటిషు ప్రభుత్వమువారొసగ గల బిరుదము లెవ్వియు వారి నాకర్షింపలేదు. నాల్గువత్సరములక్రిందట వీరు భారతమంత్రి కార్యాలయ సభ్యుడుగ నియమింపబడి, ఆంగ్లదేశమునకు జనినపుడు, భారతస్వాతంత్ర్యమునకు, ఆపదవియందెంతవరకు పనిగునో అంతవరకు కృషిసల్పిరి. అచ్చటనుండి, భారతప్రభుత్వకార్యనిర్వాహకవర్గసభ్యుడుగ నియమింపబడి, ఈ దేశమునకు వచ్చినప్పటినుండియు గూడ విశ్రాంతి యెరుగకుండ దేశరక్షణ కార్యనిర్వహణమున నిమగ్నులైయుండిరి. వీ రింకను జీవించియున్నచో, నింకను అత్యున్నతమగు పదవుల నంది, దేశమున కెంతయో సేవ యొనర్ప గల రనుటకు సందియము లేదు. శ్రీ రావుగారు మధ్యరాష్ట్రమునకు వలస వెళ్లిన ఆంధ్రులు. కృష్ణాజిల్లావారు అందుచే వీరికి సహజముగ ఆంధ్రులయెడలను, ఆంధ్రరాష్ట్రోద్యమముపైని అభిమానము మెండు. రాష్ట్రాంతరమున నున్నను వీరు ఆంధ్రాభ్యుదయము సత్యంతో త్సాహముతో గమనించుచుండిరి. వీరు భారతమంత్రికి సలహాదారుగ నున్న కాలమున ఆంధ్రరాష్ట్రము సిద్ధించియుండవలసినది. అటుల జరుగక పోవుట వారి ప్రయత్నలోపమునే గాదు. వీరిమరణమువలన, ఆంధ్రులు దేశాభిమానపూరితుడును ప్రతిభాశాలియునగు సోదరుని గోల్పోయిరి. భగవంతుడు శ్రీ రావుగారి ఆత్మకు శాంతిని ప్రసాదించుగాక యని ప్రార్థించెదము.

పంజాబు సాంఘిక ఒడంబడిక

ఈ దేశమున సాంఘిక ఐక్యత నెలకొనవలె ననినయెడల, పరిపాలనాధికారము ముందుగ భారతీయుల హస్తగతము గావలె నని గాంధి మహాత్ము డీవారము హరిజన్ పత్రికయందు తన నిశ్చితాభిప్రాయమును ప్రకటించెను. ఇటీవల క్రిప్సురాయబాంముల సందర్భమున గూడ మహాత్ము డట్టి యభిప్రాయములనే తెలుపుచు, బ్రిటిషు ప్రభుత్వమువారి దేశమున పరిపాలనాధికారమును దేశీయుల కప్పగించదలచితి మని ప్రకటించి ముస్లిం లీగును గాని, కాంగ్రెసు పక్షమును గాని, మరే పక్షమును గాని, ఆ యధికారము వహింపవలసినదిగ కోరి యుండవలసిన దని నుడివిరి. ఆవిధముగ ఆహ్వానింపబడిన పక్షము ఇతరపక్షములు సహకారము లేకుండ పరిపాలనను నిర్వహింపజాలదు. అందుచే, ఇతరపక్షములతో సఖ్యము కుదుర్చుకొని, సమాధానమార్గము నవలంబించుట తప్పని సరియగును. ఆ సంఘటన యెంత సరియైనదో ఇపుడు పంజాబు ప్రధాని యగు సర్ సికందర్ హయత్ ఖాన్‌గారు, సిక్కులనాయకు డగు బలదేవసింగుగారితో గావించుకొనిన యొడంబడిక వలన దెలియనగును. ప్రస్తుత ఉపద్రవపరిస్థితులలో పంజాబు రక్షణకు అన్నిసంఘముల వారును కలసి పనిచేయుటకును, వివాదాస్పదమగు అంశముల నెవరును ప్రస్తుతము రేకెత్తించకుండ సాంఘిక సామరస్యమును పెంపొందించుటకును ఈ యొడంబడిక ఉద్దేశింపబడెను. బెంగాలునందు గూడ ఫజులుల్ హక్‌గారి కృషివలన, హిందూమహమ్మదీయసఖ్యత చాల వరకు పెంపొందింపబడుచున్నది. ఇటులనే, పాకిస్థాన్ మొదలగు వివాదాంశములను తాత్కాలికముగ నిలిపియుంచుకొని, భారతస్వాతంత్ర్యముకొరకు అన్నిపక్షములవారును కలసి యెందుకు ప్రయత్నింపరాదు? సర్ సికందరువంటి ప్రముఖులు అట్టిప్రయత్నములకు నడుము లు కట్టుకొనుటచితము గాదా!

వ్యాఖ్యలు-విమర్శలు

కాంగ్రెసు శిక్షణను భంగపరిచినందుకు నీమీద ఎందుకు చర్యతీసుకోకూడదో కారణం చూపించుమని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు స్పీకరు సాంబమూర్తిగారిని సంజాయిషీ అడిగారు.

ఎన్నోరోజులైంది సంజాయిషీకోరి. ఈ రోజుకూడా రాష్ట్రసంఘంవారికి సాంబమూర్తిగారు సమాధానం యివ్వలేదు.

తమను సంజాయిషి అడిగి పుచ్చుకోటానికి రాష్ట్రసంఘంవారికి అధికారమే లేదంటూ అఖిలభారత కాంగ్రెసు సంఘ కార్యదర్శికి అర్జీ పెట్టుకున్నారు.

అదే చాలు మీరు చూసుకోటానికి అంటూ రాష్ట్రసంఘంవారికి దాని నకలొకటి అంపించారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారికి ఈ సత్కారం చాలనుకున్నారు శ్రీ సాంబమూర్తిగారు!

* * *

"ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు నిర్ణయించినవిధంగా వాక్స్వాతంత్ర్యాన్ని, వర్తమాన స్వాతంత్ర్యాన్ని అలక్షిస్తున్నట్టయితే ప్రజాస్వామ్యభావాలకూ, హేతువాదానికీ కాంగ్రెసులో తావే వుండదని శ్రీ సాంబమూర్తిగారి వాదం. వాక్స్వాతంత్ర్యానికి భంగం జరగకూడదన్నమాట వాస్తవమే. కాని, స్వాతంత్ర్యం (freedom) స్వైరవిహారంగా (license) మారితేనో? శ్రీ సాంబమూర్తిగారు కోరేది స్వైరవిహారమే గాని స్వాతంత్ర్యంకాదు. స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగపరిచినప్పుడే స్వైరప్రవృత్తికిందికి దిగుతుంది.

* * *

ప్రజాస్వామ్యమే కాంగ్రెసుకు ప్రాణవాయువు అనటానికి సందేహంలేదు. అధికసంఖ్యాకుల నిర్ణయానికి అల్పసంఖ్యాకులు లోబడటమే ప్రజాస్వామ్యానికి ప్రధాన సూత్రం. అలహాబాదులో జరిగిన అ. భా. కాం. సంఘం పాకిస్థాన్ విధానం పనికిరాదని అత్యధికసంఖ్యాబలంతో తీర్మానించింది. ఆ తీర్మానంతో తామేకీభవించలేకపోయినప్పటికీ, కాంగ్రెసులోనే వుండదలచినపక్షాన, అల్పసంఖ్యాకులు అధికసంఖ్యాకుల నిర్ణయాన్ని గౌరవించితీరాలి. లేదా కాంగ్రెసు నుండి తొలగిపోనైనా పోవాలి. అంతేగాని కాంగ్రెసులోనే వుండి కాంగ్రెసు తీర్మానాలకు బద్ధులు గాక, కాంగ్రెసుకు విరుద్ధంగా దేశంలో ప్రచారం చెయ్యటం ఇదేటి ప్రజాస్వామ్య సిద్ధాంతం? ఇదెక్కడి వాక్స్వాతంత్ర్యం?

* * *

శ్రీసాంబమూర్తిగారు ప్రతిపాదించే సిద్ధాంతాన్నమనుసరించి నూటికి తొంభై తొమ్మిది మంది చేత ఆమోదించబడినప్పటికీ కాంగ్రెస నిర్ణయానికు కాంగ్రెసువాదులు బద్ధులు కాకక్కర లేదు. వాక్స్వాతంత్ర్యం, వర్తమాన స్వాతంత్ర్యాలను అడ్డుపెట్టుకొని ఎంతటి అక్రమాలు జరగనైనా వాడేసి తప్పుకోవచ్చు. ఆజేమని అడిగితే అదికూడాకి నీకు అధికారమెక్కడిదని దబాయించనూ వచ్చు!

* * *

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘంవారి అంతు తమకు ఎందుచేత వర్తించదో శ్రీ సాంబమూర్తిగారు మరొక బిత్త కారణం తెలుపుచున్నారు. 1937 లో తనను అసెంబ్లీకి స్పీకరుగా ఎన్నుకొన్న వెంటనే కాంగ్రెసులో గౌర్వనిర్వాహక పదవులనూ, ఎన్నికపదవులనన్నిటినీ వదులుకున్నామనీ పస్తుతం కాంగ్రెసులో సామాన్య చందాదారుగ మాత్రమే వున్నాననీ అందుచేత తమకి స్వాతంత్ర్యం వున్నదనీ శ్రీ. సాంబమూర్తిగారంటారు శ్రీసాంబమూర్తిగారు కాంగ్రెసులో పదవులన్నిటినీ త్యజించి వుండవచ్చుకాని తాను కాంగ్రెసువాదిగనే ఎసెంబ్లీకి సభ్యుడుగా ఎన్నికోబడిన సంగతి శ్రీ సాంబమూర్తిగారు ఇంతలో విస్మరించారా? కాంగ్రెసు ఆజ్ఞలకు లోబడి ప్రవర్తిస్తానని కాంగ్రెసు ప్రమాణపై సంతకంచేసినమాటను శ్రీ సాంబమూర్తిగారిప్పుడు కాదనగలరా?

* * *

స్పీకరుగా వున్నంతవరకూ ఎసెంబ్లీకి సంబంధించిన పనుల్లో ఏపక్షం తరపున పనిచేయకూడదే గాని, స్పీకర్ పదవంతమాత్రాన తమ్ము ఆ పదవిలో కూర్చోబెట్టిన కాంగ్రెసు నిబంధనలను కాలరాయగలరా? స్పీకర్‌గా తమపదవికి తిలోదకాలివ్వదలచినప్పుడు కాంగ్రెసు అనుమతికై కాచుకోలేదా? తుదకు తమ లండన్ ప్రయాణం సైతం కాంగ్రెస్ అనుమతిలేక విరమించుకోవలసిరాలేదా?

* * *

కాంగ్రెసుమహాసభ తరవాత కాంగ్రెసు వ్యవహారా లన్నిటికి అ. భా. కాం. సంఘం కంటె అధికారంగల సంస్థ మరొకటిలేదు. అట్టి అ. భా. కాం. సంఘం అత్యధిక సంఖ్యాకులతో, ఆసుదిగ్గంగా ఆమోదించిన తీర్మానాన్ని ప్రతిఘటించడంకంటె నియమభంగం వేరేవుంటుందా? ప్రచారం చెయ్యటం కూడా నియమోల్లంఘనమే అని కాంగ్రెసు నిబంధనలు స్పష్టంగానే చెబుతున్నవి. తాము చేసేది కాంగ్రెసు ఆజ్ఞాతిక్రమణమన్నమాటను సాంబమూర్తిగారి విధంగాను కాదనలేరు. ఆంధ్రరాష్ట్రకాంగ్రెసుసంఘానికి సన్నడగటానికి అధికారమేమిటని తార్కికునివలె వాదించడం శ్రీ సాంబమూర్తిగారివంటి ఆంధ్రప్రముఖుడికి చెల్లునా? ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘానికి ఒకప్పుడు తాము దక్షులై, అధ్యక్షులై, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘం యొక్క చలవమీదనే అసెంబ్లీసభ్యులై, అధ్యక్షస్థానంవరకూ పాకిపోయిన శ్రీ సాంబమూర్తిగారిప్పుడు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు నీవిధంగా అగౌరవించినందుకు ఎవరికి ఏవిధంగా అభినందించాలో మాకు తెలియకుండా వున్నది.

చక్కెరకరవు

మదరాసు, జూను 16:—

మదరాసులో చక్కెరకరవు యింకా తగ్గలేదు. బజారులో దుకాణదారులకు సప్లయి చాలనందున కాబోలు కొనవలచిన వారికి కావలసినంత యివ్వలేకుండా యున్నారు. కొన్ని కాఫీహోటల్సులో చక్కెర తక్కువ వాడవలెనని బోర్డులుకూడ వ్రాసియుంచిరి. ట్రిప్లికేను లో - ఆపరేటివు స్టోర్సునందు కూడ సప్లై పూర్తిగ లేదని తెలియుచున్నది. పై రాష్ట్రములనుండి దిగుమతి చేయిస్తామని కలెక్టరు మారిసు గారు యిటీవల వర్తకుల సభచేసి తెలిపియుండిరి.

అమెరికా ఆరువుకవులు సహాయము వివరణ

సాలుకు 800 కోట్ల డాలర్ల సహాయం

కాంగ్రెసుకు రూజువాల్టు నివేదిక

వాషింగ్టను, జూన్ 15:—

ఆరువుకవులు వ్యవహారముల గురించి రూజ్వెల్టు అధ్యక్షుడు ఇవాళ కాంగ్రెసుకు తన అయిదవ నివేదికను సంపుచు, యుద్ధైతరదేశముల సంపత్తి నిలవడ్డు వరదలైపారు ఘట్టమునకు వచ్చుచున్నది- అని తెలిపెను.

పరస్పర సహాయం

అధ్యక్షుడు ఇట్లు తెలిపెను:—వారి అత్యవసరకాలమున మనవద్ద ఆరువుకవులు సహాయం పొందుచున్నవారు మనకు బదులు సహాయం చేయుటలో తామే ముందడుగువేసినారు. వారికి సాధ్యమైనంత ఎక్కువగా అదే ఆరువుకవులు పద్ధతిని మనకు ఇవ్వవలసిన అనేక వస్తువులను వారు మనకు పరఫరాచేయుచున్నారు. ఆస్ట్రేలియా, బ్రిటనులలో నున్న అమెరికను సేనలకు కొంత వరకు ఆస్ట్రేలియను బ్రిటిషు పరఫరాలు, ఆయుధములతో తిండి, బస, సాధనములు ఇవ్వబడుచున్నవి. మన ఆయుధకర్మాగారములకు కావలసిన ప్రత్యేకయంత్రపనిముట్లు పరికరములను మన మిత్రదేశములు పంపినవి. మనకు ఆయువుపట్టులైన స్థావరములను రక్షించుటకు బ్రిటిషు విమానశ్రేణులు సహాయపడినవి. శత్రువిమానములను గుర్తించుటకు బ్రిటిషు శోధనయంత్రములు మనకు తోడ్పడినవి. యునైటెడు దేశముల శాసనబలమున యుద్ధానుభవమున మనము పొల్గొనుచున్నాము. యునైటెడు దేశములలో ప్రతిదిన్నీ తనడాలర్లు, పౌండ్లు, రూబుల్సేగాక, తన పూర్తిశక్తితో మనుష్యులను, ఆయుధములను, ఉత్పత్తిని సమర్పించుచున్నది. మనసంపత్తినిలవ ఇప్పుడు పొంగి వరదలై పారుఘట్టమును సమీపించుచున్నది. దీని పూర్తిబలమును శత్రుబలకేంద్రములపై ప్రయోగించుటకు మన సైనిక పారిశ్రామిక నౌకానిపుణులు ఏర్పాటు చేయుటతర్వాతి మెట్టు, రష్యా, చైనా, యునైటెడు దేశముల సన్నిహిత సహకారముతో అపని చేయుటకు సమష్టి నిపుణసంఘములను బ్రిటను, యునైటెడు స్టేట్సు కలిసి ఏర్పాటుచేసినవి. ఈ ప్రపంచవిస్తృతమైన యుద్ధమును ప్రపంచవిస్తృత పద్ధతిగా సాగించుటకు వారు యునైటెడు దేశములను సన్నద్ధ మొనర్చుచున్నారు ఎక్కడెక్కడి శత్రువులపై దెబ్బతీయ వీలునో ఆ స్థలములకు నీళ్లమీద తేలే ఏనావలోనైనా, గాలిలో ఎగిరే ఏవిమానంలోనైనా మనుష్యులను, ఆయుధములను చేర్చుటకు వారు సమష్టిచర్య తీసుకొనుచున్నారు మనం దేనిని సాధించుటకు కూడితిమో ఆవిజయమును తర్వాత సమిష్టి చర్యకల్ల మనం సాధించగలము. ఈదారుణ సంగ్రామమున, యుద్ధక్షేత్రములందు యునైటెడ్ దేశములనే భావము సమసిపోదు. అది జీవించును. అది జీవించి, శాశ్వతమైన సద్భావనములకు పునాది వేయును. ఆసద్భావనములనే మనగాలి శాంతి, స్వాతంత్ర్యములను నిలబెట్టుకొనగలదు."

అమెరికను సహాయ వివరము

ఇవాళ అధ్యక్షుడు సమర్పించిన నివేదికలో 31-5-42 తో అంతమైన 8 మాసములలో, 190 కోట్ల డాలర్లకు పైగా సహాయమును యునైటెడ్ స్టేట్సు మిత్రమండలి దేశములకు చేసినదని తెలుపబడెను. 1941 మార్చినుండి 1942 మే వరకు 15 మాసములకాలంలో 449 కోట్ల 70 లక్షల డాలర్లవిలువగల సామగ్రిని, సేనలగు అమెరికాయిచ్చినది. డాలర్ల లెక్కలతో చేసినదంతా పూర్తికాలేదు. బ్రిటిషు, రష్యను, చైనీయ ప్రజలయుద్ధదీక్షకు తోడ్పడుటకుగాను 500కోట్లపౌండ్ల ఆహారపదార్థములు, మందులు ఇవ్వబడినవని, అని అధ్యక్షుని ప్రకటనలో తెలుపబడెను.

ఇప్పుడు సాలుకు 800 కోట్ల డాలర్ల చొప్పున యునైటెడు దేశములకు ఆరువుకవులుసహాయము జరుగుచున్నదనిన్నీ, నేటివరకు అమెరికాయొక్క పూర్తి కుంధ్ర కార్యక్రమంలో నూటికి 12 వంతు ఇచ్చినదనిన్నీ నివేదికబట్టి తెలియనగును.

గత శరత్కాలమున యిచ్చినసామగ్రిలో సుందుగుండు సామగ్రి చాలాతక్కువ భాగం గానుండెను గాని ఇటీవలి మాసములలో మిలిటరీవస్తువులు ఎగుమతిచేయబడిన పరఫరాలలో సగంపైగానుండెను. 31-5-1942 వరకు ఎగుమతి చేయబడిన 213 కోట్ల 80 లక్షల డాలర్ల విలువగల సామగ్రిని బ్రిటిషు కామన్వెల్తుగాక మరి 35 దేశములు పంచుకొన్నవి "మెందటిదినాలలో బ్రిటను యుద్ధమునందు యునైటెడు కింగ్డంకు తోడ్పడుటకుగాని ఆరువుకవులు ఎగుమతులు ముఖ్యంగా పంపబడినవి. ఆఫ్రికా, మధ్యప్రాచ్యము, ఇండియా, ఆస్ట్రేలియా యుద్ధరంగములలో పరిస్థితి విషమంగా నున్నందున అక్కడి యుద్ధం చేయుచుండిన మన మిత్రులకు సహాయం ఆరువుకవులు పద్ధతిగా పంపబడినది. గత అక్టోబరులో రష్యను ఒడంబడిక సంతకమగుటతో రష్యాకు యెక్కువగా సరఫరాలు పోనారంభించినవి. బర్మా రస్తా మూతవల్ల రవాణాచిక్కులు అధికమైనందున చైనాకు పంపగల సహాయం పరిమితంగా నుండెను. కాని చైనాకు బాగా సహాయం పంపగల కొత్తమార్గములు ఏర్పాటుచేయబడుచున్నవి. ఆయుధములు ఎక్కడ అత్యవసరమో అక్కడికి పంపుట, వాటిని సాధ్యమైనంత తక్కువకాలంలో తగినంతగా పంపుట, జరూరుసమస్యగా నున్నది. పంపకం యుద్ధ విషమస్థితిలో నున్నది" అని ఆ నివేదికలో తెలుపబడెను.

మదరాసులో క్రొత్త హోటల్సు

(1)

వీటి ఆవశ్యకత గూర్చి హుడుగారి వివరణ

మదరాసు, జూన్ 16:—

సర్ హెచ్. ఎం. హుడుగారు, అడ్వైజరు నిన్న సాయంకాలం వార్తు బీచిరోడు నందు విక్టరీ భోజనశాలను తెరచిరి. సాల్వేషను ఆర్మీగారు దీనిని ఏర్పాటుచేసిరి.

హుడుగారు తమ ఉపన్యాసమునందు, ఇటువంటి భోజనశాలలు ఎటువంటి కష్టపరిస్థితులందైన తెరవియుంచబడు నని రి. జపానువారు కొలంబో, కాకినాడ, విశాఖపట్నములందు బాంబులువేసి రెండు నెలలయింది అపుడు మదరాసుపైగూడ దాడియుండునని భయంగా నుండెను. మదరాసుకి యింక భయంలేదని చెప్పుటకు యిప్పటికిని వీలు లేదు. ప్రస్తుతము అటువంటిదాడి జరిగే సూచనలు అగుపడవు. గాని, యుద్ధసమయంలో భావిస్థితి యెట్లుండునో చెప్పజాలము. ఇకముందు ఏమి జరిగినా పనులు నిలిచిపోగూడదు. మామూలు ప్రజాజీవితమునకు అడ్డిదుడుకు లుండరాదనియు, అధికారులు ఎంచుచున్నారు. నగరంలో పని జరుగుచుండాలి. కావున ఆహారపదార్థముల సప్లై నిలచిపోకుండా జరుగుచుండుటకే యిటువంటి భోజనశాలలు స్థాపించబడుచున్నవి, అని హుడుగారు దలిపిరి.

కలగని ఆత్మహత్య

తురీబుద్దీను ఆను 40 సం॥ ఉపాధ్యాయుడు మొన్నరాత్రి ఐసుహౌసురోడునందు తనయింటిలో ఉరిపోసుకొని చనిపోయెను. తొలినాడు రాత్రి తనతాత కలలో కనబడి పిలిచినందున యీపని చేస్తి నని లేఖ వ్రాసి వుంచెను.

డిటెన్యూల విడుదల

మదరాసు, జూను 16:—

ఎస్. జి. రంగాగారు కిసాను సంఘాధ్యక్షులు నిన్న ఉదయం మద్రాసులో అడ్వైజరు గూడరుఫర్డు గారినిచూచి, డిటెన్యూలను విడుదలచేయుట అవసరమని తెలిపిరి. కిసాను ఉద్యమమునందు పని చేసిన నాయకులను ఫాసిస్టు ప్రతికూలాభిప్రాయములు తెలిపిన వారినికూడ ముఖ్యంగా పి. భోదండరామయ్యగారిని విడుదల చేయగోరిరి.

ప్రభుత్వంవారు పలువురు డిటెన్యూలను మరతులపైనో మరతులులేకనో విడుదల చేయ నాలోచించుచున్నారని తెలియుచున్నది. జమీందారీ ప్రాంతములలో విశాఖ, నెల్లూరు, చిత్తూరు జిల్లాలందు పన్నులు అధికంగా నున్నవని రంగాగారు తెలుపగ, ఆవిషయం ప్రభుత్వం వారు గమనించుచున్నట్లు తెలుపబడెను.

రాకపోకలు

గవర్నరుగారు నేడు ఊటీనుండి వచ్చిరి. ప్రధానకార్యదర్శి శ్రీ శాంతి రామమూర్తిగారు నిన్న ఊటీనుండివచ్చి నేడుదయం డిల్లీకిపోయిరి తిరిగి ఆదివారం సాయంకాలం వత్తురు.

బి. డబ్ల్యు. ప్రిస్ట్లీగారు, రిజన్యూబోర్డు సభ్యులు నిన్నరాత్రి ఊటీ వెళ్లిరి.

టి. అప్పిసుగారు నిన్నఉదయం మదరాసు వచ్చిరి. ఎస్. ఎ. వెంకట్రామనగారు నిన్నఉదయం డిల్లీ వెళ్లిరి.

ఉద్యోగులు మార్పులు

బి. వీరభద్రయ్యగారు, డిప్టీకలెక్టర్లు, లేబరు కమీషనరువద్ద పెర్సనలు అసిస్టెంటు I scoll 4 నెలలు సెలవోసంగబడిరి.

ఇ. ఆర్. వార్డుగారు ఉత్తర ఆర్కాడు జిల్లా పోలీసు సూపర్నింటెండెంటుగ నియమింపబడిరి.

వారిసౌజన్యం సామర్థ్యం ప్రజల నాకర్షించినవి

రాఘవేంద్రరావుగారి మరణమునకు సాంబమూర్తి సంతాపము

మదరాసు, జూన్ 16:—

శ్రీ రాఘవేంద్రరావుగారి మరణమునకై సంతాపము తెలుపుచు గౌ॥ బు. సాంబమూర్తిగారి మా ప్రతినిధికి ఇట్లు చెప్పిరి:—

డా. రాఘవేంద్రరావుగారి అకాలమరణమునకు ఆంధ్రదేశమంతయూ చింతిల్లును. రాజకీయ భేదాభిప్రాయము లెట్లున్నను, ఆయనగారి సుప్రసిద్ధ సౌజన్యత, సమర్థత, ప్రజలను ఆకర్షించినవి.

ఆయన రాష్ట్రేతరమున నున్నను, ఆంధ్రాభిమానము ఎక్కువ కలిగియుండినారు. గడచిన చెన్నపురి ఆంధ్రమహాసభ రజతోత్సవము ఆఖరుదినమున అధ్యక్షత వహించుటకు వచ్చెదనని అంగీకరించి యుండినను, కార్యభారముచే రాజాలకపోయిరి. ఏప్రిలు నెలలో తిప్పక వచ్చెదనని వ్రాసియున్నను, మదరాసు పరిస్థితులు బాగా లేనందునను, పుద్రాసులో యుద్ధభీతి చేత జనము వెళ్లిపోవుట చేతను ఆయనను ఆహ్వానించుటకు వీలులేకపోయినది. ఇంగ్లాండునుండివచ్చిన తర్వాత వారము రోజులైనను ఆంధ్రదేశ సంచారము చేయవలెనని ఆయన కుతూహలపడెను కాని అది సఫలీకృతము కాలేదు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపనవిషయమున ఆయన కెంతో ఉత్సాహమున్నది. ఆయన జీవితకాలంలో అది సమకూరకపోవుట శోచనీయము.

ఆయనకు నాయందు ప్రేమ, వాత్సల్యము ఎక్కువగా నుండెడివి. మా పరిచయము 15 సంవత్సరముల నాటిది. మా స్నేహబంధము దినదినాభివృద్ధిగాంచి అంతరంగికముగా మిక్కిలి దగ్గరకు తీసుకొనివచ్చుటచే, వారి హఠాన్మరణవార్త నాకెంతయు విచారము కలుగజేసినది. పరమేశ్వరుడు వారి ఆత్మకు శాంతి నిచ్చుగాక! వారి కుటుంబమునకు నా హృదయపూర్వక సానుభూతి తెలుపుచున్నాను.

అయిదు జపాను యుద్ధనావలకు దెబ్బ

(1)

అల్యూషియను లంకలలో శత్రువుపై అమెరికనుదాడి

అమెరికనుదృష్టిని మరల్చుటకే జపానువారు దిగిరను సూచన

వాషింగ్టను, జూన్ 15:—

కాకాకాఖువా రిట్లు ప్రకటించిరి:—

ఉత్తర పసిఫిక్ ప్రాంతము:—

ఇటీవల అల్యూషియను లంకలనుంపులోని పడమటిలంకలలో దిగినారని తెలుపబడిన జపానుసేనలపై అమెరికను సైన్యకాదళములకు చెందిన విమానములు వాడులు జరుపుచునే యున్నవి. ఈ ప్రాంతములో అన్ని ఋతువులందును వాతావరణము అధ్వాన్నముగానుండి మంచు పొగ ఆవరించి యుండును. ఆకారణంవల్ల మన పరిశీలనకు దాడులకు ఆటంకము కలుగుచున్నది. అయినను నేటివరకు వచ్చినవార్తలనబట్టి, కనీసం మూడు జపాను క్రూయిజర్లు, ఒకడిస్ట్రాయరు, ఒక ఫిరంగినావ, ఒక రవాణానావ పాడుచేయబడినవి. తొన్నిమితంగా పాడయినవని వార్తలు సూచించుచున్నవి. దిగిన శత్రు జట్లపైన, వారికి సహాయంగానున్న నావలపైన ఈ విధంగా విమానదాడులు జరుగుచునేయుండుట తప్ప, మరేవిధంగాను అల్యూషియను లంకలలో మొత్తంపరిస్థితి మారినట్లు కనపడుటలేదు.

దృష్టి మరల్చుయత్నమే

జపానువారు అల్యూషియను లంకలలో దిగుట కేవలం దృష్టి మరల్చుయత్నమే నని ఇక్కడి యునైటెడుస్టేట్సు మిలిటరీ నిపుణుల అభిప్రాయము. అలాస్కా ప్రాంతమున పెద్దయెత్తున యుద్ధసర్వలను జరుప యత్నిస్తే శత్రువులపల దండుపై యునైటెడు స్టేట్సు సైన్యనౌకాదళబాంబర్లు గుంపులుగా వచ్చిపడగలవు.

జపానువారు అల్యూషియను లం

డా॥ రాఘవేంద్రరావు

(1 వ పేజి తరువాయి)

నేను గారును భార్యదన్ని త్రిదుర్గాదాస్ గారును హాజరైరి.

జనరలు వేలు గారుకూడా తన సానుభూతిని తెలుపుటకు రాఘవేంద్రరావు గారి యింటికి వచ్చియుండిరి.

విఖ్యాతజీవి

డా॥ రాఘవేంద్రరావుగారు మొదట కాంగ్రెసువాదిగా ప్రజాజీవితమందు ఖ్యాతి పొంది తరువాత మధ్యరాష్ట్రమున తొలి లిక్ గవర్నరు హోదానుకూడా 1934 సంవత్సరము వడయగల్గిరి. వారు మొదట 1930 సం॥లోను, తరువాత 1937 సం॥లోను ఆ రాష్ట్రమున మంత్రిగా పనిచేసిరి. 1939 సం॥ వారు ఇండియా కార్యదర్శి సలహాదారుడుగా నియమింపబడిరి. వైస్రాయి కార్యవర్గ సభ్యత్వమును స్వీకరించేందుకు గారు 1941 అక్టోబరులో వైఉద్యోగానికి రాజీనామా నిచ్చిరి. ఇండియాకువచ్చినప్పటినుండి వారు జబ్బుగా నున్నప్పటికిని ఉద్యోగభారమును శక్తికి వంచనలేక నిర్వర్తించిరి.

శ్రీ రాఘవేంద్రరావు గారు దీర్ఘకాలము జబ్బుగా నున్నందుకు గ్లెస్టర్ ప్రభువు ఢిల్లీకి వచ్చినప్పుడు విచారం తెలివారని తెలుస్తున్నది. వైస్రాయి గారు కూడా ప్రతిరోజు వారి ఆరోగ్యస్థితినిగూర్చి విచారణ చేస్తూనే యుండిరి.

సర్ విజయరాగారి సంతాప ప్రకటన

ఆంధ్రోద్యమానికి గొప్పనష్టం

బెజవాడ, జూను 15:—

డా॥ రాఘవేంద్రరావుగారి మరణము గూర్చి ఆంధ్రమహాసభాధ్యక్షులైన విజయనగరం మహారాజకుమార్ సర్ విజియారాగారు యీవిధముగా తన సంతాపమును తెలుపుచున్నారు. ఆంధ్రోద్యమానికి గాను ఎక్కువగా పోరాడినవారు వారే అనవలెను. నాగపూరులోనుండి నా పదిఢిల్లీలో నుండినాపదే లేక ఇంగ్లాండులో నుండినాపదే ఆంధ్రోద్యమం నేడు మాగ్రమానవలేదు. ఆంధ్రరాష్ట్రం త్వరలో సిద్ధించాలనేఆశ వారికి విశేషముగా నుండెను. అయ్యారి త్వరగలో ప్రాప్తించగలదని ఆశిస్తుండిరి. ప్రభుత్వోద్యోగి అయినప్పటికి స్వాతంత్ర్యభావమును ఎప్పుడూ కలిగియుండిరి. వారిమరణమువల్ల ఆంధ్రులకు భారతదేశానికి తీరనినష్టం కలిగినది.

శాస్త్రీయమైన హోమోపతీ మందులు, గ్రంథములు, మందులపెట్టెలు మొదలగునవి సరసమైన ధరలకు దొరుకును.
డాక్టరు లంకరామారావు,
కానూరగ్రహారము, కానూరుపోస్టు.

ఆరోగ్యమందిరము

సర్కస్ మైదానం, గవర్నరుపేట, బెజవాడ.
ఈ యంధ్రము మగిసేవరకు ఇచ్చట మేము చికిత్సాలయము తెరచియున్నాము. డా॥ ఆచంట లక్ష్మీపతి బి. ఏ. యం. బి. సి. యం. భిషగ్రత్నగారు ఇచ్చట చికిత్సచేయుదురు. రోగులు నివసించుటకు చక్కని సదుపాయములు గలవు.
ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ లిమిటెడ్.
43, హేమీరోడ్డు, మౌంటురోడ్డు, మద్రాసు.

తర్ఫీదు పొందిన వృత్తివసవారికి

మంచితరుణము

ఓవర్‌సీస్ కమ్యూనియల్ ఫారంలో, సివిల్ ఉద్యోగమునకు నిపుణులగు పైప్ ఫిట్టర్లు, కన్‌స్ట్రక్షన్ ఫిట్టర్లు, ఎలక్ట్రికల్ ఫిట్టర్లు, జనరల్ మెయింటెనెన్సు ఫిట్టర్లు, ఇన్‌స్ట్రుమెంటు ఫిట్టర్లు, టర్నర్లు, మెషినిస్టులు, బాయిలర్ మేకర్లు, షిప్ రైట్సు కావలెను. నెలకు రు. 166/-లు జీతము, ఉచితముగా పురుషుల నివాస వసతులు, వైద్యసహాయము యివ్వబడును. ఇండియాకు రానుపోను ఉచితముగా ప్యాసేజి యివ్వబడును. ఉద్యోగ కాలపరిమితి 2 సంవత్సరములు. 12 మాసముల సర్వీసుపైన పూర్తి జీతముతో ఒకనెల సెలవు యివ్వబడును.

వయస్సు, యోగ్యతలు, తర్ఫీదు, అటుపైని స్వానుభవము, ప్రస్తుత మెక్కడ పనిజేయుచున్నది, ఇంటి అడ్రసు మొదలగు పూర్తి వివరములతో దిగువ అడ్రసుకు వ్రాసుకొనుడు.

నేషనల్ సర్వీసు లేబర్ ట్రిబ్యునల్,
"సుందర్ మహాల్" పీటర్సురోడ్డు, కాథడ్రల్ పోస్టు, మద్రాసు.

డ్రాయింపులను అర్థముచేసికొను సామర్థ్యము గల నిపుణులు మాత్రమే తీసికొనబడుదురు.

పంజాబులో సాంఘిక సామరస్యము

వరములను సర్ సికందరు ప్రకటించుట

సిక్కునాయకునకు మంత్రివర్గమున స్థానము

లాహోరు, జూను 15:—

నేడు మధ్యాహ్నము లాహోరులో పత్రికావిలేఖరుల సభజరిగింది. పంజాబులో సాంఘిక సామరస్యమును కలిగించుటకు పంజాబు అసెంబ్లీయునైటెడు పంజాబుపార్టీ నాయకుడు సర్దారు బలదేవసింగుగారున్నూ, యూనియనిస్టు లేక మంత్రివర్గపార్టీ నాయకుడైన సర్ సికందరు హయతుఖానుగారున్నూ కలసి ఒక విధానమును (ఫార్ములా) సిద్ధపరచారు.

ప్రధాని ప్రకటన

నేడు పత్రికావిలేఖరులసభలో సర్ సికందరుగారి ఫార్ములాలోని మరతులను ప్రకటించారు. వీటిని సర్ సికందరుగారొక ఉత్తరరూపముగా సర్దారు బలదేవుసింగారికి వ్రాసిపంపారు. ఝుట్కాకు సంబంధించిన నేర్పాట మతవిషయములు సంబంధించిన శాసనములు, పంజాబులో ప్రభుత్వోద్యోగములు, సెంటరులో సిక్కుల ప్రాతినిధ్యము, మొదలైన వాటిని గురించి యీ లేఖలో వ్రాయబడెను. పంజాబులో అన్ని సంఘాలకుకూడా వర్తించడానికి వీలుగా వుండేలాగు యీ మరతులు వ్రాయబడెను.

ఝుట కా

ప్రభుత్వమువారి పరిపాలన కిందవున్న సంస్థలలో ముస్లిములకు హిందువులకు సిక్కులకు వేరు వేరు వంటశాలల నేర్పాటుటకు వీలున్నయెడలను, వాటిలో మాంసాహారమును తినుటకు వసతియున్నయెడలను ముస్లిములు, సిక్కులు, హిందువులు, తమతమ మతముల ధర్మముల ప్రకారము చంపబడిన జంతువులమాంసము తమ తమ పద్ధతుల ప్రకారము వండుకొని తినుటకు యీమూడు మతములవారికీకూడా స్వాతంత్ర్యముండగలదు. జంతువధ చేయుటలో వకమతమువారు తక్కిన మతములవారి మనస్సులకు నొప్పి కలిగేలాగు పనిచేయగూడదు.

గురుముఖిని నేర్పుట

అన్ని పాఠశాలల్లోను వెంటనే గురుముఖిని రెండవ భాషగానే నేర్పుట సాధ్యమగునని అవకాశము కలగగానే దీనికి తగిన యేర్పాటులను చేయుట కేవిధమైన అభ్యంతరమూలేదు. దీనికి సంబంధించిన ఫార్ములా అన్ని మతాలవారికీ కూడా సమానముగానే అన్వయిస్తుంది.

మతవిషయములకు సంబంధించిన శాసనములు

ప్రత్యేకముగా వక మతమునకు మాత్రమే సంబంధించిన విషయములను గురించి శాసనసభలలో చట్టములను చేయదలచినప్పుడు ఆ చట్టమును చేయవలెనా చేయగూడదా అనే విషయమును శాసనసభలలో ఆ మతమునకు సంబంధించిన సభ్యులుమాత్రమే నిర్ణయించవలెను. ఏ స్టేజిలోనైనా ఆమతమువారు నిర్ణయమును చేయవచ్చును.

ప్రభుత్వోద్యోగములు

పంజాబులో సిక్కులు మొదలైన అన్ని మతముల వారికిన్నీ ప్రభుత్వోద్యోగముల నియమించుటకు విషయములో యే మతమువారికైన్ని వుద్యోగము లియ్యబడగలవో యిదివరకే నిర్ణయించబడెను. సిక్కులకు 100 కి 10 వుద్యోగములు నిర్ణయించబడెను ఈ సంఖ్యను తగ్గించకుండా మంత్రులందరూ కూడా శ్రద్ధగా చూస్తూవుండవలెను.

సెంటరులో సిక్కులకు ప్రాతినిధ్యము

సెంటరులో కార్యనిర్వాహక సంఘ సభ్యుల సంఖ్యను హెచ్చించుటకు మళ్లీ ఏర్పాటు చేయబడగానే ఆ సంఘములో సిక్కులకు కూడా కొన్ని స్థానములు ప్రత్యేకించబడును. సెంట్రలు గవర్నమెంటులోకూడా కొన్ని వుద్యోగములు సిక్కులకు కియ్యబడును. దీనినిగురించి యిప్పటికలేనే యీటుపైనికూడా పంజాబు మంత్రివర్గంవారు చాలా శ్రద్ధగా పనిచేస్తూవుంటారు."

విలేఖరులసభలో సర్ సికందరుగారు మరతులను ప్రకటిస్తూయీలాగు చెప్పారు.—

సర్దారు బలదేవుసింగుగారు నా ఫార్ములాను ఆమోదించారు. తానున్నూ తన పార్టీవారున్నూ నాకు సర్వవిధములా సహాయము చేస్తానని వాగ్దానము చేశారు. నేను వారికిన్నీ వారి పార్టీవారికిన్నీ కృతజ్ఞతను తెలుపుతున్నాను. పంజాబులో అన్ని పార్టీలవారుకూడా ఈవిషయములో సహాయం చేయవలెనని పంజాబు కౌరతనంవారు కోరుతున్నారని మంత్రులందరి పక్షమున నేను ఆత్మసాక్షిగా వాగ్దానము చేస్తున్నాను.

అఖిలపక్ష మంత్రివర్గములు

ఇండియాలో ప్రతిరాష్ట్రంలోను కూడా అఖిలపక్షమంత్రివర్గము లేర్పడవలెనని యీసారి యుద్ధం ప్రారంభమైన వెంటనే నేను విజ్ఞప్తిని ప్రకటించాను. కాని దురదృష్టవల్ల ప్రధాన రాజకీయ పక్షములవారు నా విజ్ఞప్తిని ఆమోదించలేదు. పంజాబు అసెంబ్లీలో అన్ని పార్టీల వారు మంత్రివర్గమునకు సహాయము చేయవలెనని నేనిప్పుడుకూడా కోరుతూనే వున్నాను. దేశరక్షణము, దేశంలో శాంతిని నెలకొల్పుట, సామాన్యప్రజలలో నిర్భయత్వమున్నూ ఆత్మవిశ్వాసమున్నూ కలిగేలాగు చేయుట ఆవశ్యకములతోను అతిశయోక్తులతోనుకూడిన వదంతులను వారలను వెంటవెంట నేఖండిస్తూవుండుట, మొదలైన విషయములలోనైనా అన్ని పార్టీలవారునూ కలిసి పనిచేసినయెడల చాలా అధికమైన మేలు తప్పకుండా కలుగుతుంది.

ప్రజలతోద్వాటు ముఖ్యావసరము

పంజాబులో శాంతిని నెలకొల్పుటకున్నూ ప్రజల ప్రాణములను, గౌరవమును సొత్తులను కాపాడుటకున్నూ దొరతనమువారే ప్రధానమగు బాధ్యతను వహించవలెను అందుకు వారు అవసరమైనయేర్పాటులన్నిటిని చేసేవున్నారు. ఈ విషయంలో వివిధపార్టీలవారు అనేక కారణాలవల్ల యిప్పటివరకు దొరతనంవారికి మనఃపూర్వకముగా సహాయము చెయ్యడము లేదు వారిప్పుడైనా మనఃపూర్వకంగా సహాయముచేయవలెనని నేనుకోరుతున్నాను. అందువల్ల చాలా గొప్ప ఫలితము కలుగుతుంది. అన్ని పార్టీలవారు నున్నూ అన్ని సంశయములను అభిప్రాయ భేదములను రాజకీయ వివాదలను పోకీలను పూర్తిగా వదలుకోవలెను. ఈ మహోపద్రవస్థితిలో అందరూ పూర్తిగా యేకీభవించవలెను.

న్యాయము, స్వాతంత్ర్యము, సమానహక్కులు

న్యాయము, స్వాతంత్ర్యము, సమానహక్కులు, యివి మూడూ మనకు ముఖ్యతమములైన ఆశయములు. శత్రువులు పూర్తిగా వోడిపోతేగాని యీ ప్రపంచమందంతటా స్థిరపడవు. పంజాబు అసెంబ్లీలో ఆర్థికబిల్లు యిసిగరశే ఆమోదించబడెను. కాని దీనికి అవసరమైన సవరణల నుపపాదించవచ్చును. ఇటుపైని వివాదమూలములైన బిల్లులను దొరతనమువారు శాసనసభలలో వుపపాదించరు.

రాజకీయములైన వివాదంతో దొరతనమువారికేమీ సంబంధం లేదు. పాకిస్థాను మొదలైనవాటికి అనుకూలంగాను ప్రతికూలంగాను ఆయా పార్టీలవారు చేసే ప్రచారమువల్ల శాంతికి భంగము కలుగనియెడల దొరతనమువారు దానిని నిషేధించరు. ఈప్రచారముతో దొరతనమునకు ఏ విధమైన సంబంధము లేదు. సభల విషయం కూడా యింతే. వాటిలో అల్లరు జరుగనియెడల దొరతనంవారు వాటినికూడా నిషేధించరు.

ఝుటకావిషయంలో గవర్నమెంటుకు సంబంధించిన సంస్థలలో వంతులవారు చంపుటకు యేమతమువారికి కూడా హక్కులేదు 1937 లో అన్నిమతాలవారి ప్రతినిధులతోనుకూడిన ఒకసభ జరిగింది. ఆసభలో దీనికి సంబంధించిన తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదించబడెను."

సర్ సికందరుగారికి బలదేవుసింగుగారు లేఖ వ్రాయుట

ఈ ఫార్ములా మరతులను తెలుపుచూ సర్ సికందరుగారు తనకు వ్రాసిన వుత్తరమునకు సర్దారు బలదేవసింగుగారి రీతిగా సర్ సికందరుగారికి జవాబు వ్రాశారు.

"మీరు నాకు వ్రాసినలేఖలో మీరు చేసిన వాగ్దానములవల్ల అన్ని పార్టీలవారున్నూ కలసి పనిచేయుటకు అవకాశములు చాలా అధికమయినాయి. అన్ని పార్టీలవారూ కలసి పనిచేసిన యెడల ఇప్పటి సరళూ పరిష్కరించబడడానికి వీలులేకుండావున్న గొప్ప సమస్యలు కూడా చాలా సులభముగానే పరిష్కరించబడగలవు"

నేడు మధ్యాహ్నము జరిగిన పత్రికావిలేఖరుల సభకు సర్దారు బలదేవసింగు, ప్రధానమంత్రి సర్ సికందరుహయతుఖాన, రెవిన్యూమంత్రి సర్ చోటూరాం, పబ్లికు వర్కున మంత్రి మాలిక్ ఖిజారు హయతుఖాను తివానాగార్లు మొదలైన ప్రముఖులు చాలామందికూడా వచ్చారు.

సిక్కునాయకుని ప్రకటన

దీనినామోదిస్తూ సర్దారు బలదేవుసింగుగారీ రీతిగా వక ప్రకటనచేశారు. "సర్ సికందరుగారి సంకల్పము యీ డేరుటకు నేనున్నూ నా పార్టీవారున్నూ సర్వవిధములా వారికి సహాయము చేస్తాము. ప్రస్తుత స్థితిలో పంజాబులో అన్ని మతాలవారున్నూ ముఖ్యముగా సిక్కులున్నూ దేశరక్షణ విషయములోను దేశములో శాంతి క్రమములను కాపాడుటలోను పంజాబు దొరతనమువారికి సర్వవిధములా సహాయము చేయవలెనని నేను కోరుతున్నాను."

బలదేవు సింగుగారికి మంత్రిపదవి

పంజాబు మంత్రివర్గంలో బలదేవుసింగుగారిని సిక్కుల ప్రతినిధిగా అనగా వక మంత్రిగా నియమిస్తారని యిప్పుడు చాలామంది చెబుతున్నారు.

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, జూన్ 16:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెడిక్ పప్పు ఆఫీసురకం	87-8-0 88-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	87-0-0 88-0-0
ఎక్సు సెల్లర్	90-0-0 92-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	12-8-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు సెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	115-0-0 116-0-0

చక్కెర

ప్యారీ యస్. యఫ్. ఓ. ఆర్. నెల్లికుప్పం	32-2-6

లోహపు మార్కెటు

మదరాసు, జూన్ 16:—

రంకుములాము రేకులు:— డోరియా రేకుల 24 గేజి హండ్రెడు వెయిటు కట్ట 86-0-0
26 ,, ,, బండలు 60-0-0
కాదా రేకులు:— 26 గేజి హండ్రెడు వెయిటు 24 గేజి రూ 50-0-0
,, 26 గేజి రూ 60-0-0

మెటల్ షీట్సు గుండ్రనివి యం. యస్ చదరమైనవి (హండ్రెడ్ వెయిట్)

1/4	59-0-0
5/16	40-0-0
3/8 టు 1	36-0-0
1 1/2" టు 1"	36-0-0
కడ్డీలు వివిధ సైజులవి హండ్రెడ్వెయిటుకు	30-0-0 రూపాయలనుండి 36-0-0 రూపాయల వరకు.
స్క్వేడిమ్ కడ్డీలు 1/4" టు 1/2" × 1" టు 3"	60-0-0
ఆక్సిల్ కడ్డీలు 1 1/4" నుండి 2	40-0-0

(ఉక్కు రేకులు బారంవెల)

(ధరలు నూటికి ప్రకారం)

1/4" × 2" × 2 రేకులు బా. 1-కి	35-0-0
,, ,, ,,	45 0-0
యు. యస్. రేకులు (హండ్రెడ్ వెయిటు 8/16" టు 3/8"	50-0-0
యు. యస్. పీపాకట్లు 1/16" × 1" టు 2"	45-0-0
,, 1/4" × 1" టు 1 3/4"	45-0-0

లో కూడా యింతే. వాటిలో అల్లరు జరుగనియెడల దొరతనంవారు వాటినికూడా నిషేధించరు.

ఝుటకావిషయంలో గవర్నమెంటుకు సంబంధించిన సంస్థలలో వంతులవారు చంపుటకు యేమతమువారికి కూడా హక్కులేదు 1937 లో అన్నిమతాలవారి ప్రతినిధులతోనుకూడిన ఒకసభ జరిగింది. ఆసభలో దీనికి సంబంధించిన తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదించబడెను."

విదేశధరలు

లండను వెండి బంగారు

లండను, జూన్ 15

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
నాయిదా	23-1/2	23-1/2
డొన్సుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, జూన్ 15

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3 1/2%	పౌ 62/-	62/-
కాన్‌సోల్సు 2 1/2%	82-5/8	82-9/16
కన్వర్షనులోను 3 1/2	107-9/16	107-9/16
యుద్ధపత్రములు 3 1/2	105-3/16	105-1/8
ఫుడింగులోన్ 4%	115-3/16	115-3/16
విక్టరీబాండ్లు 4%	114-1/2	114-1/2
చార్టర్డు బ్యా॥ ఐ. ఎ. & సి,	7-1/4	7-1/4
ఈస్టరను బ్యాంకు	పౌ 4-1/4	4-1/4
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు	59/-	59/-
నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	29	29

లండను మారకము

లండను, జూన్ 15:—

తం తేదీమీద	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/
,,	4.03 1/2	4.03 1/2
,, మాడ్రిడ్	40.5	40.5
,, మాంట్రియల్	4 43/4.47	4.43 4 47
,, బరక్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి (లా)	1/5-31/32	1/5 31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 15 —

	శనివారము క్లోజింగు	సోమవారము క్లోజింగు
జూలై	18 08/18.09	17.87/17.89
అక్టోబరు	18 36/18.40	18 19/18 20
డిసెంబరు	18.50/18.51	18 32/18 33
జనవరి	18 57/18.57	18.38/18 38
మార్చి	18 69/18 69	18 50/18 50
మే	18.79/18.79	18 59/18 5[illegible]
సుధ్యరకము హాజరు	19 60	19 41

July (Highest) 18.23 at 10 42
,, (Lowest) 17.87 at 15 00

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జూన్ 15:—

	వెనకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు	లండనుమీద 4.03 3/4	4 03 3/4

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూన్ 15:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	188 12 0
కంబ్రా	(జూలై)	165.4 0
బెంగాల్	(జూలై)	160 0
బ్రోచ్ అత్యధికధర	(జూలై-ఆగస్టు)	189-4-0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	185-0-0

దూదిధర నిలుకడతో ప్రారంభమైనా కొద్దిగా హెచ్చుతగ్గులతోనుండి వ్యాపారం వల్ల తరువాత హెచ్చెను. ముగింపువేళకు స్థిరంగా నుండెను.

బొంబాయి పంటలు

బొంబాయి, జూన్ 15:—

అవిసెగింజలు	(సెప్టెం)	రూ 8-1 9
వేరుసెనగలు	(ఆగస్టు)	రూ 66 12 0

(అ. ప్రె

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 16:—12-30 x॥

సవరను 1-కి	(టోకుధర)	37-6-0
సవరను 1 కి	(చిల్లరధర)	37-8-0
మింటుబార్ గోల్డు తులా॥ 1-కి	(రెడి)	48.14.0
గోల్డుమూసా తులము 1-కి		48-8 0
సీసు వెండి తులము 100-కి	(రెడి)	83-8-0
వెండి ,,	(వాయి)	81-12-0
వెండి తులం 1-కి		0-14-0

ఎ. ఐ. సి. సి. ఇన్స్పెక్టరు

కాకినాడ చేరుట

కాకినాడ, జూను 15:—

నిన్న సాయంకాలము అఖిలభారత కాంగ్రెసుసంఘ ఇన్స్పెక్టరు శ్రీ నందకుయిలాలుగారు కాకినాడ విచ్చేసిరి. రేపు రాజమండ్రి వెళ్లెదరు. 17 తేదీ సాయంకాలానికి అమలాపురం జేరెదరు. (స్వ. వి.)



మీకు వెస్టెండ్ వాచీలు- వైండింగ్ బటన్:- వెస్టెండ్ వాచీలో ప్రతి భాగము బహు చాకచక్యముగా చేయబడినది. వైండింగ్ బటన్ చూడుడు. యిది సూక్ష్మమైనదే. దీనివలననే గడియారము వైండింగ్ చేయబడి పనిచేయును. బొమ్మలో చూపిన ప్రకార మిదొక క్రొత్త డిజైను. లేమ, చెమట లోనికిపోయి యంత్రచలనము చెడకొట్టకుండ కాపాడును.

సెకండస్ న్యూ కాలిబర్ టాన్సే
నికెల్ రు. 45 ఎల్వర్ప్లేటెడ్ స్టీల్ రు. 53
రోల్డుగోల్డు రు. 60 18 క్యారెటుగోల్డు రు. 138

సెకండస్ న్యూ కాలిబర్ రెక్టాంగ్యులర్ చెలలు పైన తెల్పినవే

(ఎ) వైండింగ్ బటన్ (బి) హెల్బైల్ నెక్, భద్రపరుచుటకు అమర్చబడినది. (సి) స్టీల్ చేంబర్ (డి) ప్రాక్టికల్ వైండింగ్ స్టెం. (ఇ) వాటర్ప్రూఫ్.

వెస్టెండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి - & - కలకత్తా.

"కాసబిన్"

అన్నివయస్సులయందు శ్రేష్ఠమైన దగ్గు మందు! రొమ్ముపడిశము, ఉబ్బసము కోరింత దగ్గు, పడిశము గొంతుగరచుకొనుట మొదలగువాటికి త్వరగా గుణమిచ్చును.

BENGAL CHEMICAL
Calcutta · Bombay

మద్రాసు ఏజెంట్లు:—ఎన్. దేశాయ్ గౌండర్ & కో., 41, బందర్ వీధి

స్త్రీలకు కడుపునొప్పి, ఋతుసంబంధమైన జబ్బులు, వంధ్యత్వము, గర్భస్రావము, గర్భాశయసంబంధమయిన వ్యాధులు

సుందరి సంజీవని

(ఏనుగ మార్కు)

వాడినచో అమోఘముగా పనిచేయును.

వెల:—సీసా 1-కి రూ. 1, 3 సీసాలు రూ 2-10 లు.

మకరధ్వజ వటి

(బంగారు మిళితమైనది)

ఇంద్రియస్థలనము, స్వప్నస్థలనము, పుంస్త్వహీనత, నరముల బలహీనతకు శ్రేష్ఠమయినదిగా నిరూపింపబడినది.

వెల:—30 మాత్రల సీసా ఒకటికి రూ. 3.

UNJHA PHARMACY
ఉంఝా ఫార్మసి

గాంధీరోడ్, అహమ్మదాబాదు, బొంబాయి 2, పూనా సిటీ, ఉంఝా.

ఏజంట్లు:— వెంకటేశ అండ్ కో.,
ట్రంక్‌రోడ్, నెల్లూరు.

షరా:— అన్నిచోట్ల ఏజంట్లు కావలెను. కోరువారికి ధరల జాబితా ఉచితము.

వేదం వేంకటరాయశాస్త్రులవారి
కథా సరిత్సాగరము
అద్భుత నీతి వ్యవహార కథలు. సులువైన వచనము.
భాగములు I, II, III, V, VI సిద్ధముగా నున్నవి. IV భా. అచ్చవుచున్నది. ఒక్కొక భాగము రు. 1-4-0. వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్, పాగతోట, నెల్లూరు.

రోజాపుష్పలేహ్యం
మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని హరించి కాలవిలేచనమును చక్కగా కలిగించును. 15 తులాడబ్బా రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7 0
పి. శి. ఏ. అందు కంపెనీ, No. 2
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

అజీర్ణమునకు అన్ని పేగులు మరియు కడుపులోని జబ్బులకు హ్యూలెట్సుమిక్చరు ఎంత వయస్సులో నైన సేవించుడు.

HEWLETT'S MIXTURE

మంచి రిజల్టులవద్దను పాపులోను 4 ఔన్సులు మరియు 10 ఔన్సుల సీసాలతో దొరకును.

అసమానమైన

రేడియం ఎమరీ

RADIUM EMERY SUPERFINE QUALITY

రేడియం ఎమరీ తగినగ్రేడెడ్ గ్రెయినులలో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ సప్లయి చేయబడును.

రేడియం ఎమరీ రైసుమిల్లులు, సిండిమరలు, ఎమరీ పేపరు, ఎమరీగుడ్డ తయారు చేయుటకు, గ్రైండింగ్ పిల్సు, మెటల్ యిండస్ట్రీ, ఆప్టికల్ యిండస్ట్రీ, యెలెక్ట్రో ప్లేటింగ్, వాల్వుగ్రైండింగు మొదలైనవాటికి నుపయోగించును.

సోల్ ఏజంట్లు:— ఆనంద బ్రదర్సు, గోరి బిడ్ నూర్ (మైసూరు సంస్థానం)

రేడియం ఎమరీ దిగుమతిచేయుటకూడ దొరకును.

సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాస్) లిమిటెడ్, ఎం. నూరి వీరయ్యపీఠి, బెజవాడ.

ఆకలిగొన్న రోగి ఆహారమునిరాకరించెను

మలేరియా జ్వరపీడితుడు ఏ ఘనఆహారము తీసుకొనకపోవడమే ప్రమాదమునకు కారణము. జ్వరపునిమముచే దుర్బలమైన నరస్నాయువులకు పుష్టికరఆహారము అత్యావశ్యకము. ఆహారము అగత్యమైనప్పుడు బలహీనముగా నుండుటచే ఆహారము జీర్ణమవదు

ఇట్టిస్థితిలో డాక్టరు హార్లిక్సును సిఫారసు చేయుదురు. జీర్ణశక్తికి ఏలాటి హానిగలుగజేయక జీర్ణమై పూర్వపు పటుత్వమును చేకూర్చును. తేర్గడకాలమునందు ఇతరరోగాలురాకుండ కాపాడును.

మలేరియా మృత్యువునుండి తప్పించుకొన్న ప్రజలు హార్లిక్సు సేవనచే స్వల్పకాలములోనే దేహదారుఢ్యమును పొందియున్నారు.

హార్లిక్స్

కోల్పోయిన శక్తి చైతన్యములనుచేకూర్చును

దంపుడు బియ్యం

అఖిలభారత గ్రామపరిశ్రమల సంఘమువారే కర్టిఫికేట్ పొందబడి బటమిన్ రైస్ అనో డియమ్ ద్వారా తెనాలిలో తయారగుచున్న అన్నిరకముల దంపుడు బియ్యములకు ఆర్డ్యాన్సుపంపుతూ ఆర్డరు లనిచ్చి తెప్పించుకొనగోర్గుము.

మద్ది వెంకటరంగయ్య, గుంటూరు.

మనవి

సమస్త ఆయుర్వేద ఔషధములకు ఖ్యాతిగాంచిన నిలయం.

శ్రీ సంజీవిని ఆయుర్వేద ఫార్మసి,

హెడ్ ఆఫీసు, భీమవరం ఫ॥గో॥(రిజిష్టర్డు)

క్యాటలాగు ఉచితము.

వ్రతముచెడి సుఖముదక్కని ఈ ప్రచారం ఎవరికొరకు?

సి. ఆర్. కన్న ఒక మెట్టుపైకిపోవుచున్న సాంబమూర్తి

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

బెజవాడ, జూన్ 13:— శ్రీ సాంబమూర్తిగారు రిపబ్లికు విషయమై ప్రచారంసాగిస్తున్నారు. కాని గత ప్రపంచ సంగ్రామకాలములో డిపెలరా చేసినటుల ఇండియను రిపబ్లికును ప్రకటన చేయడం, రిపబ్లికు మంత్రివర్గము బ్రిటిషు ప్రభుత్వమునకు పోటీగా పన్ను వసూలు చేయడం, సైన్యములు పెట్టుకోవడం, పరిపాలన సాగించడం మొదలైన కార్యక్రమమును సాంబమూర్తిగారు అవలంబించదలచలేదు. అట్టికార్యక్రమమును కాంగ్రెసు అవలంబించదు. అట్టి కార్యక్రమము లేనపుడు అట్టి రిపబ్లికు భావమును ప్రజలలో ప్రబోధము చేయుటకేమి అవసరము ఇపుడుగలదో గ్రాహ్యమగుటలేదు. 1929 సంవత్సరమునకు పూర్వము 'డొమినియను స్టేటసా' 'సంపూర్ణ స్వాతంత్ర్యమా' అనుచర్చ ఉన్నపుడు సాంబమూర్తిగారు సంపూర్ణస్వతంత్రపక్షమున రిపబ్లికు భావమును ప్రచారముచేసినారు. అది అప్పుడు సమంజసము అవసరము.

ఇప్పుడీప్రచారం అనవసరం

1929 లాహోరు కాంగ్రెసులో సంపూర్ణ స్వతంత్ర మంగీకరించబడినపిమ్మట ఆ ప్రచారముయొక్క ఆవశ్యకత బొత్తిగాపోయినది ఇండియాలోని సైజానులో, బరోడా సంస్థానాధీశునో తెచ్చి రాజకీయములోకూడిన స్వతంత్రమును సంపాదించుట భారతజాతీయవాదుల ఆశయము కానేకాదు. ఇండియాకు సంపూర్ణస్వతంత్ర మనగా రిపబ్లికను విధానమే నని ఆ బాలగోపాలమునకు తెలుసును దీనిని చెప్పుటకు రాజగోపాలాచార్యులగారితో కలసి మద్రాసురాజధానిలో సంచారముచేయుట సాంబమూర్తిగారికి అనవసరవిషయము.

యుద్ధంలో పాల్గొనవలెనను ప్రచారం

కాని సాంబమూర్తిగారు రెండవమెట్టు నుంచి రాజాజీగారితో అయిక్యత చెందినారు. కాంగ్రెసు తీర్మానములకు వ్యతిరేకముగా ప్రచారముచేయుటకు తమకుహక్కు కలదని శఠయములను చెప్పుచున్నారు. అట్టి స్వాతంత్ర్యమును అరికట్టుట తప్పని వాదించుచున్నారు "బ్రిటను మన దేశమునకు పుడు స్వతంత్రమివ్వకపోయి నా బ్రిటను అమెరికా వైనాల ఆదర్శములకు మన ఆదర్శములు ఒకటే గనుక బ్రిటనును మన మిత్రునిగా చూచుకొనుచు మనపై దండెత్తుటకు గొప్ప ఆశలితో వచ్చుచున్న దేశమువెంట దేశమును మ్రింగుచున్న నూతన సామ్రాజ్యవాదియగు మిగుల క్రూరులైన అగు జపానును మనము దౌర్జన్య రాహిత్యముగాను దౌర్జన్యముతోను ప్రతిఘటించుటమన ప్రస్తుతకర్తవ్యము. ఆయుధములు లేకపోయినను కర్రలతోను రాళ్లతోను పట్టి చేతులతోను జపానీయులను ఎదిరించి పోరాడి ఒక కోటిమందిని మన దేశీయులను బలిఇవ్వవలెను. జపాను మన దేశము నాక్రమించిట్లయితే నూరుసంవత్సరముల వరకు మనకు స్వతంత్రము రాదు." అని యుద్ధయత్నములను ప్రబోధము గావించుచున్నారు. "యుద్ధము ముగిసినపిమ్మట ఇంగ్లాండు మనను మోసగించదు. మోసగించజాలదు. ఇంగ్లాండుమీద గల వ్యతిరేకభావమును విడిచిపెట్టండి" అని కూడ రాజాజీగారు చెప్పినారు. ఈ బోధలకును కమ్యూనిస్టులు, రాయిస్టులు రాజద్రోహులు చేయుచున్న బోధలకును వ్యత్యాసమేమైన కలదా?

జాతీయప్రభుత్వం-లీగుతో సమాధానం

తర్వాతమెట్టు ఏమి? "జపాను దండయాత్ర వస్తున్నది. పూర్తిగా దాని నెదుర్కొనుటకు జాతీయప్రభుత్వం కావాలి జాతీయప్రభుత్వంకోసర మని కాంగ్రెసు ముస్లింలీగు ఐకమత్యం కావాలె. ఆయిక మత్యంకొరకు ముస్లింలీగు కోరుచున్న పాకిస్థాన్ సరిఅయినది కాకపోయినా ఇచ్చి తీరవలె. పాకిస్థాన్ విధజనసూత్రమును వప్పుకున్నతరువాత ద్రావిడస్థాన్ విధజనసూత్రమును అంగీకరించవలసినదే. ప్రజలకు ఆఖండ హిందూదేశమునుండి విడిపోవు హక్కు అంగీకరింపవలసినదే." అని మనమిత్రుల వాదము

'జిల్లాస్థాన్'

ఒకజిల్లావారు విడిపోదామని కోరినవారికి ఆజిల్లాస్థాన్ హక్కు ఇవ్వవలసినదేనని కూడా గొప్ప బహుశ్రద్ధలో శ్రీ సాంబమూర్తిగారు చెప్పినట్లు రిపోర్టు అయినది. జాతీయప్రభుత్వం రాకపోతే మద్రాసులోని రాష్ట్రప్రభుత్వం అయినా వచ్చినా సరే అని రాజగోపాలాచార్యులుగారి కోరిక. దానికికూడా సాంబమూర్తిగారి వ్యంగ్యమైన అంగీకారం కలదు. పాకిస్థాన్‌నుగూర్చి సాంబమూర్తిగారు చాలాకాలం మాట్లాడకపోయినా తుదకు ప్రజలకు విడిపోవు హక్కుగల దని అంగీకరించి ద్రవిడస్థాన్ హక్కు అంగీకరించుటవల్ల సిద్ధాంత మంగీకరించిన ట్లయినది.

మంత్రివర్గానికి కాంగ్రెసు అనుమతింపజాలదు

ఈప్రచారం కాంగ్రెసువాదులలో గొప్ప విముఖత్వమునే కలగజేసినది. బ్రిటిషుపక్షము ఉండియైన సుముఖత్వమైన మార్పుకలిగించెనా అనగా అది కూడా కలుగలేదు. మద్రాసు గవర్నరుగారికి యుద్ధవిషయములో తోడ్పాటు గావిస్తామని వాగ్దత్తము చేసియైనవల కాంగ్రెసు పార్టీవారు మద్రాసులో మంత్రివర్గ మేర్పరచుట కెట్టి అభ్యంతరము తమకు లేదని ఎమెరీ జవాబు చెప్పినాడు. ఈ యుద్ధములో తోడ్పాటుగావలసి వస్తుదనే కాంగ్రెసువారు మంత్రివర్గమునకు ఇదివరకు రాజీనామా యిచ్చి వచ్చినాము ఇప్పుడు తోడ్పాటు చేస్తామని మరల చెప్పి ఆ మంత్రివర్గములో జొరబడుట ఆత్మగౌరవ విహీనము. కాంగ్రెసు అట్టిదానికి అంగీకారమివ్వజాలదు. కాంగ్రెసు అంగీకారములేనిది మద్రాసు రాష్ట్రములో మంత్రివర్గ మేర్పడజాలదు.

బ్రిటనువైఖరి

ఇక అసలు జాతీయ ప్రభుత్వము విషయములో క్రిప్సు రాయబారములు విఫలము కాగానే అది యెగిరిపోయినది. తమ హిందూదేశ సామ్రాజ్యరక్షణ భారమును బ్రిటిషు ప్రభుత్వమే పూర్తిగ వహించినదని క్రిప్సుగారు ప్రకటించినారు. రాయబారము కొరకు తలుపులు తెరచియున్నను యిక ముందు రాయబారములను తాము సాగించదలచలేదనిన్ని, ఇండియా నాయకులనుండి వస్తే ఆలోచిస్తామనిన్ని ఎమెరీ క్రిప్సులు చెప్పినారు. అటులనే కాంగ్రెసువారుకూడా ఆలహాబాదులో బిసిగారు. ఇంగ్లాండునుండి రాయబారములు వస్తేనే తాము ఆలోచిస్తామన్నారు. హిందూదేశమునకు సంపూర్ణ స్వతంత్రమునకు తక్కువైన దేనిని గూర్చి ప్రస్తావించినను లాభములేదని కాంగ్రెసు తీర్మానించినది. ఇక మధ్య యెవరికొరకు యీ ఆచార్యుల సాంబమూర్తిగార్ల ప్రచారము! ఇది వ్రతముచెడి సుఖముదక్కని ప్రచారము.

కాంగ్రెసు తీర్మానాలు

యుద్ధ ప్రారంభమైన 1939 సంవత్సరం సెప్టెంబరు నెలనుండియు నేటివరకును ఒకే రీతిగా కాంగ్రెసు తన అభిప్రాయమును స్పష్టముచేసియున్నది. కాంగ్రెసు తీర్మానములు భారతజాతీయ స్వతంత్ర సమస్యాదృక్పథముతో చేయబడినవిగాని జపాను దండయాత్ర భయమువలనను, జర్మను దండయాత్ర భయమువలనను ఈ బూచీల భయముల్లచేయబడినవికావు. సంపూర్ణ స్వతంత్రము భారతదేశముయొక్క జన్మహక్కు. దానికొరకు కాంగ్రెసు చాలా సంవత్సరములనుండి పోరాడుచున్నది. ఈ గొప్ప యుద్ధము మానవకోటిలోని అన్ని జాతులయొక్క స్వతంత్రము ప్రజారాజ్యముల స్థాపనకొరకు చేయబడుచున్నదని చెప్పబడుచున్నది. గనుక ఇప్పుడే భారతదేశమునకు బ్రిటను స్వతంత్రమును ఇచ్చితీరవలెను. అలా స్వతంత్ర మిచ్చినట్లయితేనే భారతదేశము పూర్తిగా తనయావచ్ఛక్తితో బ్రిటనుపక్షమునచేరి బ్రిటనుకు శత్రువులగు జర్మను జపానులతో యుద్ధము చేయుటకు సిద్ధముగానున్నది. ఇది కాంగ్రెసుయొక్క నిర్ణయము. జపాను మనదేశముపైకి దండెత్తి వచ్చేటట్లయితే దౌర్జన్యరాహిత్యముగా సర్వవిధముల జపానీయులను ప్రతిఘటించవలెనని కాంగ్రెసు తీర్మానించియున్నది. యజమానులమార్పును కాంగ్రెసు కోరుటలేదు.

రాజాజీగారి పూర్వపు ధోరణి

ఫాసిజమునకు సామ్రాజ్యతత్వమునకు రెంటికిని పూర్తిగ వ్యతిరేకిస్తానని కాంగ్రెసు ప్రకటించినది. కాంగ్రెసుయొక్క తీర్మానములు ప్రజలకు బహుచక్కగా ప్రబోధము గావించుచు రాజాజీగారు నాలుగునెలల క్రిందటనే రాయలసీమ సంచారములో మహోపన్యాసములను గావించియున్నారు. నాటిని వేలసంఖ్యలో ప్రజలు గౌరవాశ్చర్యములతో వినియున్నారు. ఆ యుపన్యాసములు ఇంగ్లీషులోపు సకరూపమున ప్రచురింపబడియున్నవి.

"ముస్లింలీగు కాంగ్రెసు రెండుకలిసి మనదేశ స్వతంత్రముకొరకు పనిచేసినచో మనపక్షము ఇంక నెక్కువ బలవత్తరమగును. కాని బ్రిటిషువారే హిందువులు ముస్లిములు విడిపోవు భావములను ప్రోత్సహించుచున్నారు కావున ముస్లిములు మనతో చేరినను కూడ బ్రిటిషువారు హిందూదేశమునకు స్వాతంత్ర్యమిచ్చియుందురు" అని కర్నూలు ఉపన్యాసములో రాజాజీగారు చెప్పియున్నారు.

"ముస్లింలీగు మనతో చేరకపోవుటచేతనే మనకు స్వరాజ్య మిచ్చుటకు వీలులేకపోయినదని బ్రిటిషువారు ప్రపంచమునకు చెప్పుచున్నారు బర్మాలో ముస్లింలీగు లేనేలేదే. వారి కచట మతసమస్యలు లేనేలేవే. బర్మా ప్రధానమంత్రిపూర్ణస్వాతంత్ర్యముసైతం కోరక డొమినియను స్టేటసును మాత్రమే కోరినవారికి డొమినియను స్టేటసునుకూడ ఇచ్చుటకు బ్రిటిషువారు నిరాకరించినారు. ఇందువల్ల భారతీయులు దెనకను మోసపోదు ప్రపంచము మోసపోదు" అని హోస్టేట ఉపన్యాసములో రాజాజీగారు చెప్పియున్నారు.

"హిందూదేశము స్వరాజ్యముకొరకు బ్రిటనుతో పోరాడుచున్నది. మన మిరువురాపోరాటమును నిలిపివేయవలెనా అనునది ప్రశ్న. ఈ యుద్ధములో దిగిన మంచిజాతులన్నిటియొక్క ఆశయము జాతీయస్వతంత్రమయ్యున్నది. బ్రిటను తనకుమంచిదనితోచిన ఆశయముకై ఇతర జాతులతో పోరాడుచున్నది గనుక మన మేల బ్రిటనుతో మనకుగల స్వతంత్రపోరాటమును నిలిపివేయవలెను? బ్రిటను తలచుకున్నట్లయితే మనకు స్వతంత్రమిచ్చి మన పోరాటమును ఆపివేయగలదు * * * భరతవర్షమునకు స్వాతంత్ర్యమిచ్చుటయే ఈయుద్ధమును గెల్చుటకు రహస్య ఆయుధమే గాక ప్రపంచశాంతికిని ప్రపంచజాతుల స్నేహమునకును ఏకైక మార్గము. హిందూదేశమునకు స్వతంత్రమివ్వగానే, యుద్ధముతో విసిగియున్న ప్రపంచజాతులు సంధిచేసికొనుటకు సమయేవ మవుదురు. ఎవరియొక్క ప్రతిష్ఠకు భంగము లేకుండా న్యాయమైనసంధిని చేసికొనెదరు. వివిధజాతులమధ్య అనుమానములు అంతరించును" అని చిత్తూరుసభలో రాజాజీగారు ఉపన్యసించిరి.

"రెండు మూడు సంవత్సరములకు పిమ్మట ప్రపంచము ఏవిధముగా నుండునో మనకు తెలియదు. దేశము ఇప్పుడే స్వతంత్రముకావలెనని కోరుటకు ఇది యొక అధికకారణము. అక్రొత్తప్రపంచమును మనము స్వతంత్రమును పొందిన జాతిగా ఎదుర్కొనవలసియున్నది. ఆ క్రొత్తప్రపంచముకొరకు బానిసలుగా ఎదురుచూస్తూ కూర్చొన జాలము. బ్రిటను హిందూదేశమునకు స్వతంత్రము నివ్వవలెనని నిజముగా ఉద్దేశించినట్లయిన స్వతంత్రమిచ్చుటకు ఇదియే ఉత్తమ సమయము. యెప్పటికైనా ఇండియాకు స్వతంత్రమివ్వక తప్పదని బ్రిటను దేశములో దూరదృష్టిగల వారు గ్రహించియేయున్నారు. ఆ యిచ్చే స్వతంత్రము ఈక్షణమే ఇచ్చేటట్లయితే హిందూదేశముయొక్క స్నేహము శాశ్వతముగా బ్రిటనుకు కలుగును". అని తిరుపతి సభలో చెప్పిరి. స్థలసంకోచముచే ఇంకను వారి యుపన్యాసములనుండి యెత్తిచూపుట మానినాను.

ఇది కేవలం దురదృష్టం

ఇట్టి గంభీరోపన్యాసముల నిచ్చి భారతదేశముయొక్క ఆత్మగౌరవమును సంపూర్ణ స్వాతంత్ర్య వాంఛను లోకమునకు బిల్లడిచేసిన ధీరుడగు రాజాజీగారిపుడు ఎంత అధికారమిచ్చినాపుచ్చుకొనుటకు సిద్ధపడరు కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రచారం చేసి కాంగ్రెసును సర్వవిధముల బలహీనపర్చడం భరతవర్షమును విచ్ఛిన్నము చేసి పంచుకొనే వారికి ప్రోత్సాహం కలుగజేయడం దూరదృష్టం. ఎంతగొప్పవారికి కూడా బుద్ధి తలక్రిందు లగుకాలం వస్తుంది. ఇప్పటికైనను రాజాజీ సాంబమూర్తిగార్లు తమప్రచారమును పూర్తిగ నిలుపుదలచేసి కాంగ్రెసుయొక్కయు గాంధీజీయొక్కయు ఏకైక నాయకత్వముక్రింద దేశమును స్వతంత్రమునకు నడిపించుటలో తోడ్పడవలెనని గట్టిగా కోరుచున్నాను.

రాష్ట్ర సంఘానికి అధికారం లేదు

—:(*):—

సాంబమూర్తిగారి ఆక్షేపణ లేఖ

ప్రతికూల ప్రచారం సలుప ప్రాథమిక సభ్యులకు గల హక్కు

మదరాసు, జూన్ 15:— మదరాసు అసెంబ్లీ అధ్యక్షుడు బులుసు సాంబమూర్తిగారు భారతకాంగ్రెసుసంఘం ప్రధాన కార్యదర్శికి ఈ క్రిందివిధంగ ఒక వుత్తరమును వ్రాశారు.

"కాంగ్రెసుసంఘాల సభ్యులకందరికీ వాక్ స్వాతంత్ర్యమువున్నది. ఇప్పుడు దీనినిగురించి వివాద ప్రారంభించబడెను. ఈ వాక్ స్వాతంత్ర్యమునుగురించి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘంవారు 25-5-1942 వ తేదీని ఒక తీర్మానమునుచేశారు. "ఆంధ్రదేశంలో కాంగ్రెసువారందరున్ను ముఖ్యముగా కాంగ్రెసు సంఘములవారున్ను, శాసనసభలలోను స్థానిక సంఘములలోను సభ్యులుగా వున్న కాంగ్రెసువారున్ను అప్పుడు రాజగోపాలాచారిగారు జరుపుతూవున్న ప్రచారములతో యేకీభవించి సంబంధమును కలిగివుండగూడదు. ఆలాగు సంబంధమును కలిగివున్నయెడల వారిమీద చర్య జరుపవలసిందని యీ సంఘమువారు భారత కాంగ్రెసు కార్యసంఘము వారికి వ్రాస్తారు"అని యీ తీర్మానములో వున్నది.

రాష్ట్రసంఘం తీర్మానం

రాష్ట్రకాంగ్రెసు సంఘంవారి తీర్మానం ఈ క్రిందివిధంగ వున్నది:—

"రాజగోపాలాచారిగారు తన పాకిస్థాను తీర్మానములను గురించి ప్రచారము చేయుటకు యీ మధ్య దక్షిణజిల్లాలలో సంచారము చేసినప్పుడు సాంబమూర్తిగారు కూడా రాజగోపాలాచారిగారితోపాటు సంచారము చేశారు. ఇది చాలా సంతాపకరమైన విషయము. సాంబమూర్తిగారు మదరాసు అసెంబ్లీలో సభ్యుడుగాను అసెంబ్లీ అధ్యక్షుడుగాను వున్నారు. వీరిలాగు చెయ్యడం వీరిపదవికి బాధ్యతలకు కూడా తగినపని కాదు. కనుక వీరిమీద యెందుకు చర్యజరపగూడదో వీరు సకారణముగా యీసంఘమునకు తెలుపవలెను"

లేనిపోని అధికారాలను వహించుకోడం

ఈసంఘమువారు తమకు లేని అధికారము తమకున్నదని భావిస్తున్నారు. వాక్ స్వాతంత్ర్యమును సమావేశస్వాతంత్ర్యమును ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘంవారు నూచించిన ప్రకారం ఈ రీతిగా తగ్గించినయెడల సహేతుకమైన వాదమున్ను ప్రజాస్వామిక భావములన్ను కూడా పూర్తిగా తొలగిపోతాయి. ఆంధ్ర కాంగ్రెసు కార్యసంఘంవారు నిరంతరముగా ఆంధ్రదేశములోని కాంగ్రెసువారందరు తమ ఆజ్ఞలకు బద్ధులు కావలెనన్నారు. నా మీద చర్య జరుపుతామని కూడా వీరువ్రాశారు. కాంగ్రెసు సంఘముల కన్నిటికిన్నీ శాసనసభలలోను, స్థానికసంఘాలలోను సభ్యులుగావున్న కాంగ్రెసువారి కందరికిన్నీ కూడా పంపించారు.

దీనివల్ల స్వాతంత్ర్యం పూర్తిగా తొలగిపోతుంది

1937 లో నన్ను మదరాసు అసెంబ్లీకి అధ్యక్షునిగా యెన్నుకొన్నారు. వెంటనే నేను కార్యనిర్వాహకసభ్యతలు నియోజిత సభ్యతలు మొదలైనవాటికన్నిటికి కూడా రాజీనామాలనిచ్చాను. నేనిప్పుడు కాంగ్రెసులో పావలా చందాదారుడను మాత్రమే. నేను వెనుక ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘమునకు కొంతకాలము అధ్యక్షుడనుగా వుండుటవల్ల నేనిప్పుడు కూడా అధికారరీత్యా ఆ సంఘంలో సభ్యుడనుగా నుండుట తటస్థించింది. దీనికి నేను రాజీనామా నియ్యడానికి నిబంధన లంగీకరించవు. గనుక పావలా చందాదారుల వాక్ స్వాతంత్ర్యమునుకూడ భంగపరచడమే వీరి వుద్దేశముగా కనబడుతూ వున్నది. దీని వల్ల స్వాతంత్ర్యమునకు అభివృద్ధికి మూలచ్ఛేదమే కలుగుతుంది.

అసెంబ్లీ అధ్యక్షుడనైన నామీదకూడా అవిధేయతకు చర్య జరుపుటకు యీ సంఘంవారు ప్రయత్నిస్తున్నారు. ఇదొకంతహాస్యాస్పదము. దీనివల్ల మిక్కిలి అసంగతమైన స్థితి యేర్పడుతుంది. ఒక ఆంధ్రుడైన కాంగ్రెసువాది అసెంబ్లీ అధ్యక్షుడుగా వుండడానికి అనర్హుడు అని అనిపించుకునే స్థితికూడా చివరకు కలుగుతుంది.

గనుక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘంవారి లాటి తీర్మానాలను చెయ్యడానికి వారికి అధికారం వున్నదాలేదా అనే విషయమును గురించి భారతకాంగ్రెసు కార్యసంఘంవారాలోచించవలెనని నేను కోరుతున్నాను.

నాసలహా అనుసరించి

ఎల్లపుడు ఒకసీసా నిరోలిన్ "రోచ్"ను మీవద్దనుంచు కొనుడు వెంటకొనిపోవుట సులభము

దగ్గు, పడిసెము, తదితర శ్వాసకోశ బాధలకు ఇదొక్కటే గుణమునిచ్చు చున్నది

I.T.C.7

THE MARK OF SERVICE

INDIA SUPER CYCLE TYRES

ఇండియా సూపర్ సైకిల్ టైర్సు

ఎరుపుగీతగల టైరులను గమనించవలయును

REJUVINE COURSE For Energy, Vigour and Vitality

హిందూదేశములోని బలహీనజనులకు

ఒక సుప్రసిద్ధ డాక్టరు సలహా

ఇండియాలోని జనులు ఇతర దేశీయుల కంటె, బలహీనత, ధాతుపుష్టి లోపించుట మొదలగు వ్యాధులచే మిగుల బాధపడుచున్నారు. వ్యాపారులు తమ ప్రకటనలచే జనులను ఆకర్షించి తమ మందులచే వారి ఆరోగ్యమును పోగొట్టెదరు. ఇటువంటి ప్రకటనలను చూచి, మీ ఆరోగ్యమును ధనమును పోగొట్టుకొనకుడు. హిందువులయొక్క బలహీనత మొదలగు వ్యాధులనుపోగొట్టి, ధాతుపుష్టి కలిగించుటకు, ఆయుర్వేద యునాని వైద్యనిపుణులు ఒక అమూల్యమైనమందును కనిపెట్టిరి.

ఈ మందును ఉపయోగించుటవలన వేలకొలది మంది కోలుపోయిన యౌవనమును మరల పొంది సుఖజీవనము గడుపుచున్నారు. ఇదివరకు డాంబిక ప్రకటనలమూలముగ ధనము ఆరోగ్యము పోగొట్టుకొన్నవారు యిప్పుడైనను ఆరోగ్యమును సంపాదించి సుఖజీవనము చేయుడు.

ఏడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

ఏడుదినములలో యౌవనవీర్యశక్తులను పొందుట ఒక వింతయైన విషయము. అయితే యీకాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము కలిగినట్లు తెలియును. ఏడవదినము పరిపూర్ణారోగ్యమును బలమును పొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందుల పేరు "రేజూవెనిక్".

ఈ మందును మొట్టమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి గలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. "మా "రేజూవెనిక్" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదువాపసు చేసెదము" అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడురోజుల మందువెల రూ. 5/- తపాలచార్జి రు 0-8-0 ప్రత్యేకం.

మరా:—ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.

Address:
The Manager,
AKSIRI DWAKHANA (A.P.M) KALANMAHAL, P.B.41, DELHI.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.